
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 11, ఆగష్టు 2022 16 పేజీలు

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం బతుకమ్మ, బోనాలు

మంత్రి దయాకర్‌రావు



16వ పేజీలో...



ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ : గత మూడేళ్లుగా రైతుల్లో కన్నీళ్లు కళ్లలోనే కరిగిపోతున్నాయి. కర్షకులు ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంటకు ఫలితం రాకుండానే కన్నీళ్లు చవిచూస్తున్నారు. కర్షకుల కష్టం వర్షార్పణం అవుతుండగా, మరోవైపు దళారులచేతిలో దగాకు గురికావాల్సి వస్తుంది. ప్రకృతి విలయతాండవానికి ఆదిలోనే నష్టాన్ని చవిచూడాల్సివస్తుంది. ఖరీఫ్ కాలం ఆరంభం నుంచే అన్నదాతకు కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. రైతుకు దెబ్బమీ దెబ్బ పడుతూనే ఉంది. ప్రకృతి సహకరించక ఒకవైపు... పండిన పంటకు గిట్టుబాటు ధర లేక మరోవైపు రైతన్న తీవ్ర మనోవేదనకు గురౌతున్నాడు.

2 లో..

# కర్షకుల కష్టం వర్షార్పణం

ఏడాదికేడాదీ కుంగిపోతున్న రైతాంగం
తెగుళ్లు ఓ వైపు ప్రకృతి ప్రకోపం మరోవైపు
గత మూడేళ్లుగా కన్నీళ్లు పెడుతున్న రైతన్నలు

గత మూడేళ్లుగా రైతు పడుతున్న కష్టం పగవాడికి కూడా రాకూడదేమో.. భూమిని నమ్ముకుని సాగులోకి దిగిన రైతాంగానికి ఆదిలోనే ఆటంకాలు అడ్డుపడుతున్నాయి. ఇవి చాలదన్నట్లుగా ప్రకృతి విరుచుకుపడి పండినపంటను చేతికందకుండా చేస్తుండగా మరోవైపు తెగుళ్ల రూపంలో పంటను మధ్యలోనే తుంచేస్తున్నాయి. పండిన కాస్తా పంటకు గిట్టుబాటు ధర వస్తుందని ఆశపడిన రైతన్నకు దళారులు మధ్యలోనే దండుకుంటున్నారు. మూడేళ్ల క్రితం పంట భారీగా దిగుబడి వచ్చినప్పటికీ పండినపంటకు తగ్గట్లు గిట్టుబాటు ధర లేక రైతులు దళారుల చేతిలో పంటను పెట్టాల్సి వచ్చింది. గత ఏడాది పంట బాగా పండుతుందని భావించినప్పటికీ తెగుళ్ల రూపంలో మధ్యలోనే పంట ఆవిరైపోయింది. ఈ ఏడాది తొలకరిలోనే విత్తనాలు నాటినా తొలిదశలోనే వానలు వరదలు భారీగా వచ్చాయి.

# వజ్రోత్సవ వేడుకల్లో భాగస్వాములు కావాలి

- ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలి
- రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి సత్యవతి రాథోడ్



2వ పేజీలో...



ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్: స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములై ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు ఆవరణలో గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ప్రజలకు జాతీయ జెండాలను పంపిణీ చేసిన అనంతరం 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా ఆనాడు మహనీయులు దేశం కోసం పోరాడి వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి స్వతంత్ర్యం సాధించుకున్న త్యాగమూర్తుల చిత్రాన్ని విద్యార్థులు, కలెక్టర్ కె. శశాంక, ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎస్పీ శరత్ చంద్రపవార్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గాంధీ సినిమా ఉద్ధేశ్య స్పూర్తిని తీసుకొని జీవితంలో ఎదగాలన్నారు.




# చిన్న పంచాయతీలపై.. భారం

కలెక్టర్ తమ పట్ల ఆలోచించాలని చిన్న పంచాయతీ సర్పంచ్‌ల వేడుకోలు

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్ : గ్రామపంచాయతీ సర్పంచ్‌లుగా ఎన్నికైతే ప్రజలకు తమ వంతుగా ఎంతో కొంత సహాయపడటమే కాక ప్రజాసేవ చేసినట్లుగా ఉంటుందని భావించిన చిన్న గ్రామపంచాయతీ సర్పంచ్‌ల పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యిగా తయారయ్యింది. ప్రభుత్వం రాష్ట్రంలో 500 లోపు ఉన్న గ్రామాలను జిపిలుగా చేశారు. కానీ ఆ జీపిలకు కావాల్సినంత ఆదాయంను సమకూర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. జనాభా ప్రాతిపదికన నెలవారిగా నిధులు విడుదల చేస్తుండటంతో మేజర్ పంచాయతీలకు ఆర్థిక ఇబ్బంది ఉండదు. ఎటొచ్చి బక్కచిక్కిన చిన్న పంచాయతీల మీదనే భారం మొత్తం పడుతున్నది.



2 లో..

# కర్షకుల కష్టం వర్షార్పణం

**(మొదటి పేజీ తరువాయి..)**

తొలకరిలోనే రైతులు వ్యవసాయానికి సన్నద్ధం అవుతూ విత్తనాలు నాటుతుండగా మరికొందరు రైతులు విత్తనాలు నాటి మొక్కవచ్చే దశలోనే జులై మాసంలో కురిసిన భారీ వర్షాలకు విత్తనాలు పురిటిలోనే కనుమరుగయ్యాయి. వరుసగా మూడేళ్లుగా రైతాంగాన్ని కుంగదీస్తున్న తీరు రైతుకంట కన్నీళ్ళు తప్ప చెప్పుకోవటానికి ఏమీ మిగలలేదు.

**తెగుళ్ల ఓవైపు...ప్రకృతి ప్రకోపంమరోవైపు...**

రైతుకు నిలువ నీడ లేకుండా ఆదిలోనే దెబ్బతీస్తున్నాయి. ప్రకృతి సహకరించకపోవడంతో రైతుకు తీవ్ర నష్టాన్ని మిగులుస్తున్నాయి. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు తోడుకావటంతో పంటిన పంట వర్షార్పణం కావాల్సి వస్తుంది. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టినా ఆ పెట్టుబడి ఖర్చులు కూడా తీరటం లేదు. తొలకరి దశ నుంచి కలుపు తీయటం మొదలుకొని కూలీలకు చెల్లించాల్సిన డబ్బులు, యంత్రాలను వినియోగించటంతో వాటికి చెల్లించే ఖర్చులు, విత్తనాలు, ఎరువులు, పైమందు ఇలా సర్వం ఖర్చులు కూడా రైతు అందినకాడికి అప్పులు చేసి పరువుకోసం సాగులోకి దిగినప్పటికీ చివరకు నష్టాన్ని కన్నీళ్ల రూపంలో చూసుకోవాల్సిన దైన్యస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వాలు రైతుకు సరైన సూచనలు, సలహాలు సకాలంలో ఇవ్వకపోవడం రైతులను చైతన్యపర్చలేకపోవడం నిరాశకు గురిచేస్తున్నాయి. ప్రభుత్వాలు మారిన రైతు కష్టానికి ఫలితం దక్కడం లేదు.

**... రైతాంగాన్ని నిలువుదోపిడీ చేస్తున్న కేటుగాళ్లు..**

విత్తనాల కోసం పరుగులు పెట్టే రైతు ఆసరాను ఆసరాగా చేసుకొని కొందరు కేటుగాళ్లు అందినకాడికి దోచుకుంటున్నారు. విత్తనాల ధర మార్కెట్లో ఒక లాగా ఉంటే అంతకు రెట్టింపుగా వసూళ్లకు పాల్పడుతున్నారు. పత్తి, మిర్చి విత్తనాల ప్యాకెట్లపై ఉన్న ధరను రైతుకు చూపించి అదే ధరను రైతునుంచి వసూళ్లు చేస్తున్నారు. దీంతో సగానికిసగం అదనంగా ఎమ్మార్పీ రేటుకంటే తక్కువగా ఉండే విత్తనాల ప్యాకెట్లను రైతుల అవసరాలను క్యాష్‌గా మలుచుకుంటున్నారు. పై ఎరువుల ధరలపై కూడా దాదాపు సగానికి తేడాలో వ్యాపారులు ఎరువులను దిగుమతి చేసుకుంటున్నప్పటికీ అంతకు రెట్టింపుగా పురుగుమందు డబ్బాలపై ఉన్న ధరను వసూలు చేస్తున్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీఎస్టీని కూడా చెల్లించకుండా దొంగచాటుగా బిల్లులను ముద్రించి అవి రైతుకు అందజేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు తనిఖీకి వచ్చే క్రమంలో నామమాత్రంగా ఆయా బిల్లులపై నమోదు చేసిన కొద్దిపాటి అమ్మకాల వివరాలను చూపిస్తూ బ్లాక్‌మనీగా చెలామణీ చేస్తున్నారు. రైతు పండించిన పంట తేమగా ఉందని దీనికి ధర ఎక్కువగా పలకదని మోసాలకు పాల్పడుతున్నారు. పంట తూకం వేసే సందర్భంలోను, ఇష్టానుసారంఘం తూకం వేస్తూ రైతును మోసం చేస్తున్నారు. పండిన పంటకు గిట్టుబాటు ధర చెల్లించకపోగా జెండాపాట పేరుతో కొద్దిపాటి పంటకు అధిక ధర పలికినట్లు ప్రచారం చేసి ఎక్కువ మొత్తంలో తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. నాణ్యత లేదని, తేమశాతం ఎక్కువగా ఉందని, పంట రకంలో తేడా ఉందని రైతును నిలువునా మోసానికి గురిచేస్తున్నారు. ఇలా ఏడాదికేడాది రైతు దగాకు గురివాల్సి వస్తుంది. ఒకవైపు ప్రకృతి సహకరించకపోగా మరోవైపు తెగుళ్ల వెంటాడుతూనే ఉన్నాయి. పండిన కొద్దిపాటి పంటకు గిట్టుబాటు లేక నష్టానికి అమ్ముకోవాల్సి వస్తుందని, దెబ్బమీద దెబ్బ పడుతుండటంతో కుటుంబాన్ని నడిపించలేని దయనీయ స్థితి లో ఉండి మధ్యలోనే తనువు చాలిస్తున్నారు. ప్రభుత్వాలు రైతులపై సవితితల్లి ప్రేమను చూపించటం రైతును మరింత కుంగదీస్తున్నాయి. ఈ ఏడాదైనా రైతు గట్టు ఎక్కుతాడేమోనని ఆశించినప్పటికీ తొలినాళ్లలోనే వర్షాల రూపంలో కన్నీళ్లు మిగిల్చాయి.

# చిన్న పంచాయతీలపై భారం

**(మొదటి పేజీ తరువాయి..)**

500లోపు జనాభా ఉన్న జిపిలకు సుమారు నెలకు రూ. 60 వేలు రావడమే గగనంగా ఉంది.ఒక మనిషికి నెలకు 1610రూపాయలు మాత్రమే వస్తాయి. రూ. 60 వేలుదాటవు ఈ డబ్బులతోనే మల్టిపర్పస్ వర్కర్స్ జీతాలు, ట్రాక్టర్ డ్రైవర్ జీతాలు, కరెంటుబిల్లు , ట్రాక్టర్ మేయిటెనెన్స్, ట్రాక్టర్ లోను నెల వారిగా, గ్రామపంచాయతీ మెయింటెనెన్స్‌లకే సరిపోను పరిస్థితి. ఈ సమయంలోనే జిల్లా కలెక్టర్ ప్రతి నెల గ్రామపంచాయతీలో పాగింగ్ మిషన్ కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ వర్షాకాలం సీజన్‌లో ఫాగింగ్ మిషన్ అవసరం ఉంటుంది. కాని చిన్న జిపిలు కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేకపోవడంతో కలెక్టర్ ఆదేశాలను అమలు చేయటం కష్టంగానే కనిపిస్తుంది. ఒక వేళ ఆదేశాలను అమలు చేయాలి అంటే సర్పంచ్‌లు అప్పు చేయాల్సిందే. ఇప్పటికే అన్ని పనులు వదులుకొని ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న సర్పంచ్‌లు కొందరు అప్పులపాలుకూడా అయ్యారు. మేజర్ పంచాయతీలకు మాత్రం ఈ ఫాగింగ్ మిషన్ కొనుగోలు చేయడం పెద్ద ఇబ్బందేమి ఉండదు. నెలవారిగా లక్షల రూపాయలు రావడం వల్ల సాధ్యం అవుతుంది. కాని చిన్న పంచాయతీలకు సంబందించే ప్రభుత్వమే ఆలోచించి ఈ సీజన్‌లో ప్రజలను దోమల నుండి కాపాడటం కోసం ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇస్తేనే బాగుంటుందనే అభిప్రాయంను చిన్న పంచాయతీల సర్పంచ్‌లు వ్యక్తంఉస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రబుత్వ నిధులు గ్రామపంచాయతీల్లో ఇప్పటి వరకు జమ కాలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబందించిన కూడా ఒక నెల తప్పించి మరో నెల రావడంతో పంచాయతీ మేయింటెనెన్స్ ఇబ్బందిగా మారింది. దీనికి తోడు అనేక గ్రామపంచాయతీల పరిధిలో గతంలో చేసిన పనులకు సంబందించి ఎంబి రికార్డు అయినా ఇప్పటి వరకు ఆ డబ్బులు రాకపోవడంతో అనేక మంది సర్పంచ్‌లు అప్పులు పాలయ్యారు. ఇలాంటి పరిస్థితిల్లో ఫాగింగ్ మిషన్ కొనుగోలు చిన్న పంచాయతీలకు భారంగానే కనిపిస్తుంది. ఫాగింగ్ మిషన్‌కు సంబందించి మేజర్ పంచాయతీల ద్వారా కొనుగోలు చేసి ఆయా పంచాయతీలో ఉపగియించిన తరువాత చిన్న పంచాయతీలకు ఇవ్వ వచ్చు. ఎందుకంటే నెలలో ఏ విధంగా చూసిన మూడు నుండి నాలుగు సార్లు స్ప్రే చేస్తే సరిపోతుంది. మిగిలిన రోజుల్లో ఇతర పంచాయతీలకు సహకరించవచ్చు. దీనికి తోడు ఖర్చు కూడా భారీగానే వస్తుంది. ఒక సారి స్ప్రే చేస్తే రెండు నుండి మూడు వేల వరకు ఖర్చు వస్తుంది. ఈవర్షాకాలం సీజన్ పూర్తయిన తరువాత ఈ ఫాగింగ్ మిషన్‌తో పని ఉండదు. దీనిని మూలకు పడేయడం వల్ల తిరిగి వచ్చే వర్షాకాలనికి ఉపయోగించాలన్న పనిచేయదనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. జిల్లాలో 50శాతం 1000లోపు జనాబా ఉన్న జిపిలే ఉండటమేగాక ఇతరత్రఅదాయాలు కూడాలేవు ఇంటి పన్నులు వచ్చేపరిస్థితి నామమాత్రమే.దంతాలపల్లి మండలంలోని లక్ష్మిపురం జిపిలో 350 జనాబా, డోర్నకల్ మండలంలోని దుబ్బతండా477, కన్నిగుండ్ల 329, పత్తెదుబ్బతండ476, మరిపెడ మండలంలోని పంపబందతండ జిపిజనాబా 476, యలమంచితండ 446, కేసముద్రం మండలంలోని బిచ్చానాయక్ తండ 471, మహబూబాబాద్ మండలంలోని హరియాతండ 500, జర్పులతండ 493, కెవలాతండ 425, నెల్లికుదురు మండలంలోని లక్ష్మిపురం 489, కొత్తగూడమండలంలోని మొండ్రాయిగూడెం 425, తాటివారంపల్లి 493, పెద్దవంగర మండలంలోని బిసి తండా 492, బోవిజాతండా 460, పడమటితండ 462, రెడ్యాకుంట తండ 396, బయ్యారం మండలంలోని ఇసుకమెది జిపి జనాబా 318, నారాయణపురం 488, వెంకటాపురంగ్రామపంచాయితీ జనాబా 438, ఇంకా 600లోపు ఉన్న జిపిలు కూడా 50పైననే ఉన్నాయి.ఈ పంచాయితీలకు ఇతరఅదాయాలు లేవు కేవలం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనాబాప్రాతిపదికగా వచ్చెడబ్బులతోనే ముందుకుసాగాల్సిఉంది వెయ్యినుండి 1500వందల జనాబా ఉన్న జిపికుకూడా కష్టంగానేఉంది రెండు వేల నుండి 6000వేలు అపైగా ఉన్న జిపిలకు నిదులకొరత ఉండదు.కేసముద్రం బయ్యారం గార్ల కొరవి కంబాలపల్లి ఈ మేజరుపంచాయితీలకు నెలకు ఎట్లలేదన్నా 6లక్షలపైననే వస్తూఉంటాయి ఎటువచ్చి జనాబాలేని చిన్నపంచాయతీలపైననే మోయలేని బారం పడుతున్నది.ఇలాంటి పరిస్థితిలో ఈ చిన్న పంచాయితీలకు ఇబ్బందిలేకుండా ఫాగింగ్ బిషన్స్‌ను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇవ్వడం ఒకమార్గం లేదంటే దాతలను ఎతకడం మరోమార్గం అదాయంఉన్న జిపిలద్వారా కొనుగోలు చేసి ఈపంచాయితీలలో ఉపయోగించిన తర్వాత చిన్నపంచాయితీలకు ఇవ్వడం చేస్తే ఈ వర్షాకాలం దోమలనుండి బయటపడవచ్చు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని మేజర్‌పంచాయతీల ద్వారా కొనుగోలు చేయించి ఆ ఫాగింగ్ మిషన్‌లను చిన్న పంచాయతీలకు కూడా సహకరించే విధంగా ఆదేశాలు ఇస్తే ఈ దోమల బారి నుండి ప్రజలంతా సురక్షితంగా బయటపడుతారు.

# వజ్రోత్సవ వేడుకల్లో భాగస్వాములు కావాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

కష్టపడి, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని సమాజంలో గౌరవప్రదంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సదయ్య, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, ఆర్డీవో కొమురయ్య, తహశీల్దార్ నాగభవాని, కౌన్సిలర్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖుష్ మహల్‌లో జరిగే స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ గోపి

**వరంగల్ కలెక్టరేట్, ఆగష్టు 10, ప్రభాతవార్త**

ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వరంగల్ ఖిలా కోటలోని ఖుష్ మహల్‌లో వేడుకలను నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ బి.గోపి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య అతిథికి, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఏర్పాట్లు జరగాలన్నారు. వేదిక పై, వేదిక ముందు, వేదికకు ఇరువైపులా ఏర్పాట్లు అన్ని పక్కాగా జరగాలన్నారు. ఒక వేళ వర్షం వచ్చినా స్వాతంత్ర్య వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు .ఈ కార్యక్రమంలో డీసీపీ, ఆర్‌డీఓ, ఏసీపీ, మున్సిపల్ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# దామెరలో ఇంటింటికీ జాతీయ జెండాలు పంపిణీ

**ఎల్కతుర్తి, ఆగష్టు 10, ప్రభాతవార్త**

మండలంలోని దామెర గ్రామంలో అంగన్వాడీ టీచర్లు గ్రామ పంచాయితీ సిబ్బదితో పాటు వివిధ గ్రామాల్లో 75వ స్వాతంత్ర ద్యినోత్సవం సందర్భంగా ప్రభత్వు ఆదేశాల మేరకు వజ్రోత్సవంలో భాగంగా డోర్ టు డోర్ సర్వే చేసి ప్రతి ఒక్కరికీ గడపగడపకు వెళ్లి పంపిణీ చేసినట్లు అంగన్వాడీ టీచర్ సాతూరి ప్రేమలత,శ్యాల త్రివేణి చింతపల్లిలో మాలతి వీరనారాయణపూర్‌లో మంజుల జిల్లుల గ్రామంలో సరిత గోపాల్‌పూర్ కోతుల నడుమ తిమ్మాపూర్ కేశవపూర్ తదితర గ్రామాల్లో జాతీయ జెండాలు అంగన్వాడీ టీచర్ల పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు వెంటనే పెట్టాలి

## మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రవన్న

**హసన్‌పర్తి, ఆగష్టు 10, ప్రభాతవార్త**

వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు వెంటనే పెట్టాలి మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట రవన్న డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎంఎస్‌పీ మండల కోఆర్డినేటర్ రాజారపు బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి చౌరసానత నుంచి హసన్‌పర్తి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట రవన్న మాట్లాడుతూ బీజేపీ పార్టీ గత 8 సంవత్సరాల క్రితమే అధికారంలోకి వస్తే 100 రోజులలోనే ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. గత 20 రోజులుగా నిరసన దీక్షలు చేపట్టడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం ఈ వర్షాకాలపు పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని బీజేపీ పార్టీ ఎస్సీలో ఏబీసీడీ వర్గీకరణ చేసి మాట నిలుపుకోవాలని లేకుంటే రాబోవు రోజుల్లో బీజేపి పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ, రేణుకుంట్ల దుర్గా ప్రసాద్ మాదిగ, మంద వీరస్వామి మాదిగ, నమిండ్ల ప్రసాద్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరవేయాలని బస్వరాజు కుమారస్వామి

**పోచమ్మమైదాన్, ఆగష్టు 10, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజుల పాటు నిర్వహిస్తున్న స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా గ్రేటర్ వరంగల్ మహా నగరపాలక సంస్థ ఆదేశాల మేరకు 22 వ డివిజన్ కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి ఆధ్వర్యంలో శాంతి నగర్, మర్రి వెంకటయ్య కాలనీలలో స్థానిక కార్పోరేటర్ ఇంటింటికి తిరిగి పూల మొక్కలను, జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలితమే మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా స్వాతంత్రం అని వారిని మనం ఎల్లప్పుడూ స్మరించుకోవడం మన అదృష్టమని అలాగే మన దేశానికి స్వాతంత్రం వచ్చి ఆగస్టు 15కు 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ప్రతి ఇంటా మొక్కలు నాటి జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఏఈ కృష్ణమూర్తి, డివిజన్ సీనియర్ నాయకులు, ఆర్‌పిలు, అరుణ, బల్దియా జువాన్ గోల్కొండ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# లూయిస్ అంధుల పాఠశాలలో నిత్యావసర సరుకులు పంపిణీ

**పోచమ్మమైదానం, ఆగష్టు 10, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 23వ డివిజన్‌లోని లూయిస్ అంధుల పాఠశాలలో డివిజన్‌కు చెందిన ఎల్బూల అంజయ్య యాదవ్ కుమారుని వివాహ మహోత్సవం సందర్భంగా అంధుల పాఠశాల విద్యార్థులకు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను మాజీ కార్పోరేటర్ యెలుంగ శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈసందర్భంగా దాతలు మాట్లాడుతూ వివాహ శుభకార్యం జరిగిన సందర్భాన్ని పురస్కరించుకొని అంధుల పాఠశాల విద్యార్థులకు నిత్యావసర సరుకుల అందించడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వధూవరులు కార్తీక్ సొనాలీ, ఏ ప్రసన్న, ఏ. సునీల్, మల్లేశం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి ప్రారంభం

*నల్లబెల్లి, ఆగస్టు 10, (ప్రభాతవార్త*



మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన పోచమ్మతల్లి దేవాలయాన్ని బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఘనంగా ప్రారంభించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడి నిర్మాణ దాత స్థానిక మాజీ సర్పంచ్ గన్నెబోయిన చేరాలు కవిత దంపతులు ఎమ్మెల్యే పెద్దిని అభినందించారు. వీరి వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి మాజీ మండల అధ్యక్షుడు ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, స్థానిక సర్పంచ్ ఉపసర్పంచ్ క్లస్టర్ బాధ్యులు గ్రామస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మతల్లి బోనాల పండుగ

*నల్లబెల్లి, ఆగస్టు 10, (ప్రభాతవార్త*



మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం పోచమ్మ తల్లి పండుగ మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బోనాలతో శివసత్తులు అమ్మవారి పూనకంతో పాటు నృత్యాలు భక్తులను అలరించాయి. ఆయా గ్రామాలలో భక్తి శ్రద్ధలతో పోచమ్మతల్లి బోనాల పండుగను ఘనంగా జరుపుకోవడంతో పాటు అమ్మవారికి భోజనం సమర్పించి జంతుబలి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుల్లు, నృత్యాలతో అమ్మవారి దేవాలయానికి భక్తులు తండోప తండాలుగా బయల్దేరారు.

## నేడు పసరలో ' టూ కె రన్ '

### ఎస్ఐ కరుణాకర్‌రావు

*గోవిందరావుపేట, ఆగస్టు 10, (ప్రభాతవార్త:*

75వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం నిర్వహించనున్న వజ్రోత్సవ వేడుకలలో భాగంగా నేడు (గురువారం) పసరలో ' టూ కె రన్ ' నిర్వహించబడునని ఎస్ఐ కరుణాకర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉదయం 6. గంటలకు పసర ఆర్చి నుంచి చెక్ పోస్టు వరకు నిర్వహించబడునని తెలిపారు. ఆసక్తిగల యువతీ, యువకులు, యువజన సంఘాలు మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## లక్ష్మీదేవిపేట మత్స్య సహకార సంఘం చైర్మన్‌గా శంకర్‌నేడు ప్రమాణ స్వీకారం

*వెంకటాపూర్, ఆగస్టు 10, (ప్రభాతవార్త :*

మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలోని మత్స్య సహకారం సంఘం చైర్మన్‌గా నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సాద శంకర్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ నేపథ్యంలో చైర్మన్‌తో పాటు పాలక మండలి ప్రమాణ స్వీకా రం ఉంటుందని తెలిపారు. లక్ష్మీదేవిపేట, నర్సింగాపూర్, పట్వారి పల్లె, బుర్గుపేట, చక్రవర్తిపల్లె గ్రామాలకు చెందిన ముదిరాజ్ కుటుంబ సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా బాలకృష్ణ

*మరిపెడ, ఆగస్టు 10, (ప్రభాతవార్త:*

మండలంలోని నీలికుర్తి గ్రామానికి చెందిన మారగాని బాలకృష్ణను సిపిఐ మండల కార్యదర్శిగా మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఎండీ రషీద్‌ను సిపిఐ మండల సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నా వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నికల్లో జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన పోచమ్మతల్లి బోనాల వేడుకలు

*చెన్నారావుపేట, ఆగస్టు 10, (ప్రభాతవార్త*



పోచమ్మ పర్వదిన వేడుకలు మండలంలోని బుధవారం వైభవంగా జరిగాయి. శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మండలంలోని అక్కల్‌చెడ పాపయ్యపేటతో పాటు వివిధ గ్రామాల్లో మధ్యాహ్నం నుండే బోనాల సందడి నెలకొంది. ఆయా గ్రామపంచాయతీల్లో ఉన్నటువంటి పోచమ్మ ఆలయాలను అలంకరించారు. అనంతరం మహిళలు పిల్లా పాపలతో తరలివెళ్లి పోచమ్మతల్లికి దూప దీప నేవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఖాళీ సీఆర్‌టి పోస్టులను భర్తీ చేయాలి

*నల్లబెల్లి, ఆగస్టు 10, (ప్రభాతవార్త*



2022-23 విద్యా సంవత్సరంలో కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న సిఆర్‌టిలను వెంటనే ప్రభుత్వం భర్తీ చేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ దూలం మంజులకు వివిధ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నేల్, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల కళాశాలలో పనిచేస్తున్నటువంటి 937మంది గత విద్యాసంవత్సరంలో పనిచేశారని ఈ విద్యాసంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మినహా అన్ని జిల్లాల్లో రిన్యెల్ చేసుకున్నారని వారు గుర్తు చేసుకున్నారు. ఇలాంటి క్రమంలో ఈ విద్యాసంవత్సరానికి ఉమ్మడి జిల్లాలోని కస్తూర్బా కళాశాలలో జిల్లా కలెక్టర్లు స్పందించి రిన్యెల్‌తో పాటు కొత్త సిఆర్‌టిలను, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వారు కోరారు. ఖాళీగా ఉన్న పోస్టులతో ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు బోధన బోధనేతర సమస్యలు ఎదురవుతున్నాయని ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని వెంటనే ప్రభుత్వం కొలువుల కల్పన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నానాల సాంబయ్య, ఇనుగాల ఐలయ్య, రవీందర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల గోడు సీఎంకు పట్టదా..

*స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు10, (ప్రభాతవార్త:*



వీఆర్ఏల పేస్కేలు జీవో విడుదల చేయాలని డిమాండ్‌చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ఆర్డీవోకార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 17వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చాడ ఏలియా, నియోజకవర్గ ఇన్‌చార్జి మంద శ్రీనివాస్, గాదె రాములు సంఘీ భావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చిన సీఎం కేసీఆర్ వీఆర్ఏల న్యాయమైన కోరికలను తీర్చాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్ఏల మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలిశాల రాము, శివ, రమ్యజ్యోతి, రాజేశ్వరి, యాదేశ్, అభి, నాగరాజు, వెంకటరాజం, రాజ్‌కుమార్, అశోక్, యాకయ్య పాల్గొన్నారు.




## బెల్లం పటిక స్వాధీనం

*చెన్నారావుపేట, ఆగస్టు 10, (ప్రభాతవార్త*



అక్రమంగా నిల్వచేసిన బెల్లం పటికను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు. అందిన సమాచారం మేరకు మండలంలోని 16 చింతల్ గ్రామంలో తనిఖీలు చేయగా భానోతు జిమ్మిలాల్ ఇంట్లో ఏడు క్వింటాళ్ల బెల్లం స్వాధీనం చేసుకోవం జరిగిందన్నారు. ఇందుకు బాధ్యులపై కేసు నమోదు చేసి పట్టుకున్న బెల్లాన్ని ఎక్సైజ్ అధికారులకు అప్పగించడం జరిగిందన్నారు.

## వైభవంగా పోచమ్మతల్లి భోనాలు

*ఖానాపురం, ఆగస్టు 10, (ప్రభాతవార్త*



భోనాల పండుగను పురస్కరించుకొని వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పోచమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రజలు వారి మొక్కులను చెల్లించుకొని ఈ సంవత్సరం కూడా పాడిపంటలు సమృద్ధిగా పండాలని పాడిపశువులు చల్లంగా ఉండాలని పోచమ్మ తల్లికి మొక్కులు సమర్పించుకున్నారు. గ్రామసర్పంచ్ శాఖమూరి చిరంజీవి హరిబాబు ఉపసర్పచ్ మేడిద కుమార్‌ల ఆధ్వర్యంలో పోచమ్మగుడి ఆవరణ ప్రాంతంలో పుష్పాలతో అలంకరించారు. ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి మొక్కులు సమర్పించుకున్నారు. గ్రామ ప్రలందరు సు:ఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## దాతల ధాతృత్వం

### దహన సంస్కారాలకు రూ. 20 వేలు అందజేత

*కన్నాయిగూడెం, ఆగస్టు 10, (ప్రభాతవార్త :*

కన్నాయిగూడెం మండలంలోని గు గ్రేవుల గ్రామంలో కొప్పుల కమల పోషన్న దంపతుల కుమారుడు మధుకర్ అనే వ్యక్తి భద్రాచలం ప్రైవేటు ఆసుపత్రిలో అనారోగ్యంతో వారం రోజుల పాటు చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ కుటుంబం వారు తమ కుమారుడిని ఎలాగైన కాపాడుకోవాలని రూ. 55000 అప్పుగా తెచ్చి చికిత్స చేయించినప్పటికీ బ్రతుక లేదని దహన సంస్కారాలకు డబ్బులు లేకపోవడంతో కొంత మంది దాతలు ముందుకు వచ్చి 20 వేలు అందించి దహన సంస్కారాలకు సహకరించారు.

## జూనియర్ కళాశాలలో ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

*గార్ల, ఆగష్టు10 (ప్రభాతవార్త:*

75వ స్వతంత్ర భారత ద్విసప్తాహం వజ్రోత్సవ వేడుకలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. బుధవారం కళాశాల ఆవరణంలో మామిడి తోరణాలు, రంగురంగుల కాగితాలతో అలంకరించి, విద్యార్థినీలు రంగురంగుల ముగ్గులు వేసి అలంకరించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతు ఇంటర్‌మీడియెట్ కమిషనర్ ఆదేశాల మేరకు కళాశాలను అలంకరించి వజ్రోత్సవ వేడుకలను జాతీయత భావాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. మహానుభావుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ ఉన్నత చదువులను పూర్తి చేసి సమాజం గర్వించేటట్లు ఉన్నతంగా ఎదిగి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులున్నారు.




## చిరస్మరణీయుడు కటంగూరి నరసింహారెడ్డి

**సిఐ పుల్యాల కిషన్**

పరకాల, ఆగస్టు 10, ప్రభాతవార్త



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు అజరజీవి కటంకూరి నరసింహారెడ్డి, చిరస్మరణీయుల వారి సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని పరకాల సిఐ పుల్యాల కిషన్ కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు కటంగూరి నరసింహారెడ్డి స్మారక సేవా సంస్థ ఆధ్వర్య ్యంలో బుదవారం స్థానిక సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎందరెందరో స్వాతంత్ర్య సమరయోధులు దేశభక్తులను కన్న గడ్డ పరకాల పుణ్యభూమి అన్నారు. వారి ఆశయాలు ముందుకు తీసుకొని వెళ్ళుటకు అందరం కృషి చేయాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన వారసుల సంఘం అద్యక్షుడు డాక్టర్ పింగిళి విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీణ వర్గాల ఆశాజ్యోతి నరసింహారెడ్డి అని బ్రహ్మచారిగ సర్వదాస్థిని వదులుకొని జీవితం ప్రజల సేవకే అంకితం చేసిన మహానుభావుడు కటంగూరి నరసింహారెడ్డి అని కొనియాడారు. ఈ స్మారక సభలో మరో అతిథి ఆర్.వి.ఎన్‌రావు నరసింహారెడ్డి సేవలను కొనియాడారు. ఈ స్మారక సభలో పదిమంది పేద మహిళలకు పురుషులకు చీరలు, దోతుల అతిథుల చేతుల మీదుగా పంపిణి చేశారు. పరకాల ఎస్‌ఐ ప్రశాంత్ పాల్గొని ఈ సభలో స్మారక సేవా సంస్థ పక్షాన ముదురుకోళ్ల సంపత్ వందన పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**-ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగురవేయాలి**

**-పోస్టాఫీస్ లో రూ.25కు జాతీయ జెండా**

**-పరకాల హెడ్ పోస్టుమాస్టర్ కరాకుల మొగిళి**

పరకాల, ఆగస్టు 10, ప్రభాతవార్త



తపాల శాఖ పరకాల డివిజన్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు.పోస్టల్ ఉద్యోగులు, పోలిసులు, విద్యార్థులు పాల్గొని జాతీయ జెండాలను చేతభూని భారత్ మాతకీ జై, హర్ ఘర్ తిరంగా అంటూ నినాదాలు చేశారు.పరకాల హెడ్ పోస్టాఫీస్ వద్ద ప్రారంభమై ఈ ర్యాలీ పాత ఏటీఎం సెంటర్, కూరగాయాల మార్కెట్, బస్టాండ్ చౌరస్తా మీదుగా తిరిగి పోస్టాఫీస్ కు చేరింది.ఈ సందర్భంగా పరకాల హెడ్ పోస్ట్ మాస్టర్ కూరాకుల మొగిళి మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని భారత తపాల శాఖ హర్ ఘర్ తిరంగా పేరిట జాతీయ జెండాలను ఆఫ్ లైన్, ఆన్ లైన్ లో అమ్మాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ క్రమంలో ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ ర్యాలీ నిర్వహించామని చెప్పారు.ప్రతి పోస్టాఫీసులో జాతీయ జెండాలు అమ్ముతారని,సెలవు రోజులలో కూడా విక్రయాలు ఉంటాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మొగిళి అన్నారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది మల్లేశం, రాజుమోహన్, నేరేళ్ల రాజు, బండి సమ్మయ్య, పోలిస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటింటా జెండా ఎగురవేద్దాం

**-స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకొందాం**

**-కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్**

పరకాల, ఆగస్టు 10, ప్రభాతవార్త



భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని జాతీయ జెండాను ఆగస్టు 15న ప్రతి ఇంటిపై ఎగురవేయాలని, ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పరకాల మున్సిపల్ 14వ వార్డులో కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్ పిలుపునిచ్చారు. ఈ నేపథ ్యంలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. మంగళవారం 14వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికి జాతీయ జెండాల పంపిణికి కౌన్సిలర్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సిద్దించి 75వసంతాలను పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా నిర్వహించు కుంటున్న వజ్రోత్సవాల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని పేర్కొన్నారు. గడిచిన 75 సంవత్సరాల్లో దేశం ఎంతో పురోగతిని సాధించిందని, నేడు అన్ని రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా ముందుకు దూసుకెళ్తుందని వెల్లడించారు. ఈ తరుణంలో భారత కీర్తి పతాక దశ దిశల వ్యాప్తి చెందేలా వ జ్రోత్సవాలను కుల, మతాలకు అతీ తంగా ఒక పండుగ వాతావరణంలో జరుపు కోవాలని పౌరులకు సూచించారు. అనంతరం టిఆర్ఎస్ నాయ కులు రఘుపతిగౌడ్ మాట్లా డుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్దించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలను నిర్వ హించుకోవడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఇట్టి ఉత్సవాల్లో ప్రతి పౌరుడు విధిగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు పాడి నవత భగవాన్ వార్డు అధ్యక్షులు బండి వెంకటేష్, ఆర్‌పి.రుక్మిణి, వార్డు ప్రజలు, జవాన్, సతీష్, మున్సిపల్ సిబ్బందిపాల్గొన్నారు.

# మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్

పరకాల, ఆగస్టు 10, ప్రభాతవార్త



పరకాల, మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో హరితహారం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని అకుపచ్చగా మార్చేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి ఆకుపచ్చ తెలంగాణగా మార్చారని అన్నారు. సీఎం కేసిఆర్ మానవ పుత్రిక తెలంగాణకు హరితహారం అని భవిష్యత్తు తరాలకు స్వచ్ఛ వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పర్యావరణాన్ని కాపాడితేనే మానవాళికి మనుగడ సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజల భాగ్యసామ్యంతో ప్టణం పచ్చగా పరిశుభ్రంగా మార్చాలని ప్రతి ఒక్కరు కనీసం ఆరు మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు సనత్, పట్టణ ప్రచార కార్యదర్శి బొచ్చు జెమిని వార్డు అధ్యక్షులు బిచ్చు శ్రీనివాస్; ఉపాధ్యక్షులు తులసి, ప్రధాన కార్యదర్శి రెండ్ల సమ్మయ్య, యూత్ నాయకులు రేండ్ల సంపత్, సోదా అశిత్, సాదు సర్వేషం తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్టేషన్‌లో....** స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా పరకాల పోలీస్టేషన్‌లో సిఐ పుల్యాల కిషన్ మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్మరించు కోవడమే నిజమైన నివాళులని తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్దించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 15 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మగాంధీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, ఎస్ఐ ప్రశాంత్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశం గర్వించేలా వజ్రోత్సవ వేడుకలు

**ఆర్‌గూడెం ఫ్రీడ్ పార్కులో మొక్కలు నాటిన మంత్రి**

రాయపర్తి, ఆగస్టు 10, ప్రభాతవార్త



స్వాతంత్ర్య సమరయోదుల గొప్పదనాన్ని నేటి తరానికి తెలియజేయడానికి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దేశం గర్వించేలా నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుదవారం మండలంలోని ఆరెగూడెంలో 75వ సాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ పార్కును ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినందున స్వాతంత్ర్య సరయోదులకు గుర్తున ఫ్రీడమ్ పార్కులు ఏర్పాటు, దేశభక్తి సినిమాల ప్రదర్శన, ఇంటింటికి జాతీయ జెండాలు పంపిణి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 75 ఏళ్ల స్వాతంత్ర్యానికి గుర్తుగా ఫ్రీడమ్ పార్కులను ఏర్పాటుతో పాటు 75 రకాలకు చెందిన 5625 మొక్కలను నాటడం జరిగిందన్నారు. ప్రజలంతా వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనాలని ఆయన కోరారు.జిల్లా కలెక్టర్ బి.గోపి, అడీషనల్ కలెక్టర్ హరిసింగ్, డీఆర్డీవో పీడీ సంపత్‌రావు, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిఇసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నరసింహనాయక్, రైతుబంధు మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ పెండి రజిని, సుధాకర్, నాయకులు, సాగర్‌రెడ్డి, బికోజినాయక్, సుందర్‌నాయక్, ఆలకుంట్ల రాజేందర్, చిలుముల యాకయ్య, వంగాల నర్సయ్య, జలగం మల్లయ్య, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజయ్య

**-కొర్వి కృష్ణ స్వామి విగ్రహ ఆవిష్కరణకు ముదిరాజులు తరళి రావాలి**

**-కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవా సమితి స్టేషన్ ఘన్‌పూర్ నియోజవకర్గ ఇంచార్జ్ వనం సాంబయ్య**

వేలేరు, ఆగస్టు 10, ప్రభాతవార్త



కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవా సమితి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ వేలేరుకు చెందిన వనం సాంబయ్య స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి . రాజయ్యను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సికింద్రాబాద్ జేబీఎస్ వద్ద ఈ నెల 19న కొర్వి కృష్ణ స్వామి విగ్రహావిష్కరణకు రావాలని ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే రాజయ్య చేతుల మీదుగా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడారు. కొర్వి కృష్ణ స్వామి విగ్రహావిష్కరణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా జరగనుందని, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి అధిక మొత్తంలో ముదిరాజుల, ప్రజలు హాజరు కావాలని కోరారు. నగర తొలి మేయర్‌గా కొర్వి కృష్ణ స్వామి పెరుగడించి బడుగు బలహీన వర్గాలకు సేవ చేశారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్టల రాజు, ఇట్టబోయిన సంపత్, చొప్పరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్రం తీసుకొచ్చి నవభారత నిర్మాణం చేసింది కాంగ్రెస్సే

## - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి



*ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:*

దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చి నవభారత నిర్మాణం చేసింది కాంగ్రెస్ అని, స్వాతంత్ర పోరాలటంలో అడ్రస్ లేని బిజెపి నేడు గొప్పలు చెప్పుకుంటుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం 75 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఏఐసిసి, పిసిసి పిలుపు మేరకు ఆజాద్‌కీ గౌరవ్ యాత్ర 2వ రోజు హన్మకొండ జిల్లా ఐనవోలు మల్లికార్జున దేవస్థానం నుండి మొదలైన యాత్రలో నాయిని పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో ఒక పేజీ కూడాల లేని బిజెపి తామే స్వాతంత్రం తీసుకువచ్చామన్నట్లుగా ప్రచార ఆర్భాటానికి తెర లేపడం విడ్డూరంగా ఉందన్నారు. మహాత్మా గాంధీ నేతృత్వంలో దేశ స్వాతంత్రం కోసం పోరాడిన సర్ధార్ వల్లభాయి పటేల్ పేరును వాడుకుంటూ బిజెపి కుట్రలు చేస్తుందన్నారు. 1885 నుండి 1947 వరకు జరిగిన స్వతంత్ర సంగ్రామంలో అనేక ఉద్యమాలను కాంగ్రెస్ నిర్వహించిందన్నారు. ఈ నెల 9 నుండి 15 వరకు అన్ని జిల్లాల్లో 75 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి ఈ యాత్రలో ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాని పిలుపు నిచ్చారు. ప్రజాస్వామ్యం పరిఢవిల్లే విధంగా డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్‌తో అద్భుతమైన రాజ్యాంగాన్ని రూపొందించి దేశానికి ఘనత కాంగ్రెస్ అందించన్నారు. పంచవర్ష ప్రణాళికలు, 20 సూత్రాలు, మిశ్రమ ఆర్ధిక విధానాలు, హరిత విప్లవం, బ్యాంకుల జాతీయకరణ, భూసంస్కరణలు తీసుకురావడంతో పాటు దేశంలో గరీభీ హఠావో అనే పెద్ద నినాదం తీసుకువచ్చి దేశాభివృద్ధికి కాంగ్రెస్ బాటలు వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్న పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నామిండ్ల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల నేతలు, మహిళా కార్యకర్తలు, డివిజన్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## హెల్త్ ఎకనామిక్స్ పుస్తకావిష్కరణ..

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 10, ప్రభాతవార్త:*



కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ పుస్తక రచయిత ఆచార్య బి.సురేష్‌లాల్ యూనివర్శిటీ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ రాసిన హెల్త్ ఎకనామిక్స్ అనే పుస్తకాన్ని వీసీ చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఉపకులపతి ఆచార్య రమేష్ మాట్లాడుతూ భారతదేశం జనాభా రిత్యానే కాకుండా సామాజిక ఆర్థికరాజకీయ కోణాల దృష్ట్యా కూడా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. ఆరోగ్యం కేవలం ఒక హెల్త్‌సమసయ కాకుండా సమ్మిళిత వృద్ధి సాధించడానికి దోహదపడుతుందని తెలిపారు. పుస్తక రచయిత కేయూ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని అక్షర సత్యం చేస్తూ ఆర్థిక సంక్షేమం మూడు ప్రధానమైన అంశాలపైన ఆధారపడి ఉంటుందని, విద్య నైపుణ్యము ఆరోగ్యం, పర్యావరణం ఇవి మానవ మనుగడకు దోహదపడుతాయని తెలిపారు. ఈపుస్తకంలో 20వ్యాసాలు వివిధ ఆరోగ్య అర్థశాస్త్రానికి సంబంధించినవి ఉన్నావని తెలిపారు.

## విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి



*నెక్కొండ, ఆగస్టు 10, ప్రభాతవార్త*

విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాఉలు కృషి చేయాలని ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్ అన్నారు. బుధవారం భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా నెక్కొండ మండల కేంద్రంలో గాంధీ చలన చిత్రప్రదర్శనకు వెళ్తున్న విద్యార్థుల బస్‌ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పిలలతో కలిసి మూవీ వీక్షించారు. హైస్కూలు ప్రాంగణంలో మొక్కలను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల్య దశ నుండే దేశ స్వాతంత్ర్య యోదుల ప్రస్థావనలు స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక దశలను విద్యార్థులతో చర్చించి విద్యార్థులను దేశం గొప్ప తనాన్ని, దేశభక్తిని పెంపొందించేందుకు కృషి చేయాలని నెక్కొండ మండల తెరాసా పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, గుండ్రపల్లి సర్పంచ్ బొంపల్లి రాజేశ్వర్‌రావు, మండల నాయకులు బక్కి కుమారస్వామి, విద్యా కమిటీ చైర్మన్ రాజు అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన బిజెపి నాయకులు

*నెక్కొండ, ఆగస్టు 10, ప్రభాతవార్త*



ఇటీవల రోడ్డు ప్రమాధంలో గాయపడ్డ బిజెపి నాయకులు జాటోతు అనిల్‌నాయక్ దంపతు లను బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మదనో మ్‌న్‌రావు బుదవారం పరామర్శించారు. తక్షణ సహాయంగా నాలుగు వేల రూపాయల ఆర్ధిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ మ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు దొంతి దేవేందర్‌రెడ్డి, నార్లగిరి రామలింగం మాజీ కార్పొరేటర్ తాళ్లపెల్లి రమేష్, దామచర్ల రామారావు, నాయిని అశోక్ తదితరులు ఉన్నారు. అనంతరం నెక్కొండ మండల కేంద్రానికి చెందిన శ్రీహరి ఇటీవల ప్రమాధవశాత్తు గాయపడగా ఎంపిపి గటిక అజయ్‌కుమార్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు తోట సాంబయ్య, బండారి రమేష్, కాసు మల్లికార్జున్‌రెడ్డి, దేవనబోయిన విజేందర్, లైషెట్టి వినయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బలపడుతూ అధికారం వైపు బిజెపి పరుగులు

*చెన్నారావుపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త*

గ్రామీణ పట్టణ గిరిజన ఆదివాసీ ప్రాంతాలనే బేదాం లేకుండా భారతీయ జనతా పార్టీ బలపడుతూ అధికారం సాదించడమే కోసం పరుగులు పెడుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతి దేవేందర్‌రెడ్డి అన్నారు. చెన్నారావుపేటలో బుదవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న మొన్నటి వరకు హేలన చేసిన ప్రతిపక్ష పార్టీలు ప్రస్తుతం బిజెపి అంటే వారికి వనుకు మొదలైందన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు మార్పులు కోరుకున్నారని ఇదే విధానాన్ని తెలగాణ ప్రజలు నమ్మకాన్ని పెంచుకుంటున్నారన్నారు నియోజకవర్గంలో రోడ్లన్ని అధ్వానంగా ఉన్న ప్రభుత్వం నిధులు మాత్రం కేటాయించడం లేదన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మధన్‌మోహన్‌రావు, రామలింగం, వనపర్తి మల్లయ్య, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేయూవీసీ రమేష్‌కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీ ప్రతినిధులు

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 10, ప్రభాతవార్త:*



జాతీయ సమైక్యత కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుధవారం బ్రహ్మకుమారి ప్రతినిధులు కాకతీయ యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ తాటికొండ రమేష్‌కు రాఖీ కట్టారు. ఈసందర్భంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా జాతీయ సమైక్యతను తెలిపేలా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు.

## ఉద్యమ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి




*నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త*

బుధవారం నర్సంపేట పట్టణంలోని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల మాట్లాడుతూ 1942క్విట్ ఇండియా ఉద్యమాన్ని ఆగస్టు ఉద్యమం అని కూడా అంటారు. క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో మతోన్మాది బీజేపీ ఆర్‌ఎస్ఎస్‌ను వ్యతిరేకంగా అదేవిధంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అన్నారు. స్వాతంత్ర ఉద్యమ కాలంలో ఎటువంటి పాత్ర నిర్వహించకుండా నేడు బీజేపీ ప్రభుత్వం తామే నిజమైన దేశభక్తులమని, స్వాతంత్ర పోరాట యోధుల మని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారత వనిలో ఏనాడు జాతీయ జెండాను ఎగురవేయని ఆర్‌ఎస్ఎస్, మతోన్మాది బీజేపీ నేడు కేంద్రంలో స్వాతంత్ర ఉద్యమం గురించి, దేశభక్తి గురించి తామే నిజమైన వారసులమని ప్రచారం చేసుకుంటుందని ఆయన విమరి ్శంచారు. దేశ సమైక్యతను దెబ్బతీసే విధంగా మత ఘర్షణలు సృష్టించిందని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం రావాలని అనేక ఉద్యమాలలో ప్రత్యక్షంగాను కమ్యూనిస్టుల నాయకత్వంలో మహిళలు మఖ్యపాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వరంగల్ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల, జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల ఉమా, పట్టణ నాయకులు, ఎండీ ఫారిదా, వజ్జంతి విజయ, జెట్టి స్వర్ణలత, ఇప్ప సమత, తాళ్లపెల్లి ప్రవళిక, శ్రీలత, కొలువుల ప్రియాంక, తెలకళపెల్లి స్వప్న, ఉదయగిరి నాగమణి, గణిపాక ఇంద్ర, బి లక్ష్మి, రజిత తదితరులు సాల్గొన్నారు.

## ఐక్యవేదిక జిల్లా కన్వీనర్‌గా మోహన్‌నాయక్

*చెన్నారావుపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త*

లంబాడ ఐక్యవేదిక వరంగల్ జిల్లా కన్వీనర్‌గా మండలంలోని బోడమాణిక్యతండా గ్రామానికి చెందిన భూక్య మోహన్‌నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్‌ఉమార్ రాష్ట్ర కోఆర్డినేటర్ రమేష్‌నాయక్‌లు బుదవారం నియామకపు ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా మోహన్‌నాయక్ మాట్లాడుతూ లంబాడ గిరిజనుల ఐక్యతకు తమవంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. అందరి సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.


## విద్యార్థులలో దేశభక్తి, సృజన పెంచడానికే ఉత్సవాలు



*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 10, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వతంత్ర భారత వజ్రోత్సవాలను కాకతీయ విశ్వవిద్యాలయ వివిధ విభాగాలు, కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య పి.వరలక్ష్మి విద్యార్థులలో దేశభక్తి, సృజన పెంచటానికి ఈ తొమ్మిదిరోజుల కార్యక్రమంలో ప్రతీ ఒక్క విద్యార్థి పాల్గొనాలని అన్నారు. కళాశాల ప్రధాన ద్వారాన్ని మామిడి ఆకుల తోరణంతో అలంకరించారు. దేశభక్తి పాటలు పాడారు. అనంతరం ఐసెట్ కార్యాలయంలో గాంధీ చిత్రాన్ని విద్యార్థులతో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో ఆచార్యకె.రాజిరెడ్డి, బోధనా, భోదనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మరిన్ని నూతన అంశాలతో కార్యశాలలు నిర్వహించాలి
## -కేయూ వీసీ ఆచార్య తాటికొండరమేష్



*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 10, ప్రభాతవార్త:*

మిషన్ లెర్నింగ్, కృత్రిమ మేధా మానవుని దైనందిన జీవితంలో అంతర్భాగం అని కేయూ వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల కోఎడ్యుకేషన్, నిట్ వరంగల్‌సంయుక్తంగా నిర్వహిస్తున్న పదిరోజుల రీసెంట్ రీసెర్చ్ ట్రెండ్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మిషిన్ లర్నింగ్ కార్యశాల ప్రారంభ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆన్‌లైన్‌లో పాల్గొని కమిటీ హాల్‌నుంచి వెబ్‌ఎక్స్ ద్వారా ప్రసంగించారు. సాంకేతికతలో విప్లవాత్మక మార్పులు జీవన విధానంలో ప్రవేశం జరిగిందన్నారు. మరిన్ని నూతన అంశాలతో కార్యశాలలు నిర్వహించాలని కోరారు. కారయక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.మల్లారెడ్డి, ప్రధాన వక్త ఆచార్య రామ్‌మోహన్‌రెడ్డి, ఆచార్య టి.కిషోర్‌కుమార్, కో-ఆర్డినేటర్ అసిం ఇక్బాల్‌తోపాటు కళాశాల అధ్యాపకులు వాణి, ఫాతిమా, రమణబాబు, రాజేష్‌రెడ్డి, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త

స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా బుధవారం వర ంగల్ జిల్లా, నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో ఫ్రీడమ్ పార్కులో



మొక్కలు నాటడం మరియు స్కూలు ఆవరణలో 75వ సంవత్సరం ఆకార ంలో చెట్లు పెట్టడం మరియు జాతీయ జెండాను స్కూల్ పిల్లలకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవనీయులు గ్రామ సర్పంచ్, గొడిశాల మమత సదాన ందం గౌడ్, ఎంపీటీసీ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి రాజమౌళి, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రామచంద్రరావు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సంపేట పట్టణ కేంద్రంలో....

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా గుంటి రజిని కిషన్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో 6వ వార్డులోని ఎంఆర్ ఫంక్షన్‌హాల్ వెనుక గల గ్రీన్‌ల్యాండ్‌లో ఫ్రీడమ్ పార్కు ఏర్పాటు చేసి 750 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి అడీషనల్ కలెక్టర్ బి.హరిసింగ్ హాజరయ్యారు. జాతీయ జెండా పంపిణి కార్యక్రమంలో భాగంగా బుదవారం 1772 మొత్తం ఈ రోజు వరకు 3137 జాతీయ జెండాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, మున్సిపల్ కమీషనర్ నాయిని వెంకటస్వామి, స్థానిక కౌన్సిలర్ శ్రీదేవి రామసహాయం, కౌన్సిల్ సభ్యులు తిరుమల దేవోజు, జుర్రు రాజు, రాయిడి కవిత, గడ్డమీది సునిత, మహబూబ్‌పాషామహ్మద్, మల్లీశ్వరి, ఎలకంటి విజయ్, ఒర్సు అంజలి, వేల్పుగొండ పద్మ, బోడ గోలా య, బత్తిని రాజేందర్, ములుకల వినోద, వేముల సాంబయ్య, యాకుబ్‌మియా షేక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో....

ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 75 మొక్కలు పంపిణి చేశారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ పాల్గొని మాట్లాడారు. ఈ కార క్రమంలో ఏఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, ప్రధానోపాధ్యాయులు వసుమతి, సీవో సోమా, ఉపాధ్యాయులు సురేష్, బిక్షపతి, శ్రీనివాస్, బుచ్చిరాములు, సిఆర్‌పి శ్రీనివాస్, సుశీల, పీఈటి శ్రీలత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో....

మండల కేంద్రం చెన్నారావుపేటలో



బుదవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య 75వ సంవత్సరాల వేడుకలను పురస్కరించుకొని స్థానిక చెన్నారావుపేట గ్రామపంచాయతీ కుండె మల్లయ్య ఆధ్వర్యంలో జెండాలు ఆవిష్కరించి ఇంటింటికి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, టిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య, కుసుమ నరేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అమీనాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. వీరితో పాటు మండలంలోని లింగాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలు పంపిణి చేశారు.

దుగ్గొండిలో....

మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి రక్షించుకోవాలని జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ ఆకుల శ్రీనివాస్ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని గిర్నిబావి, చలపర్తి, తిమ్మంపేట, చంద్రయ్యపల్లి, నారాయణతండా గ్రామాల్లో బుదవారం స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుదవారం మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో సంపత్‌కుమార్, ఎంపిడివో కృష్ణప్రసద్, ఎంపివో శ్రీధర్‌గౌడ్,



సర్పంచ్‌లు మోడెం విద్యాసాగర్, కూస సమత రాజు, ముదురకోల శారధ కృష్ణ, భవాణి కేశవరెడ్డి, కొర్ర మధు, లింగంపెల్లి ఉమా రవీందర్, ఏపివో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు రమేష్, అశోక్‌రెడ్డి, సిఎలు కట్టయ్య, భద్రునాయక్, దొనపాటి జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో....

భారత స్వాతంత్ర్య 75వ వజ్రోత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో వృక్షత్సోవ కార్యక్రమాన్ని బుదవారం వినూత ్న రీతిలో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ



జెండాలతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ నుండి జాతీయ జెండాలతో ర్యాలీ ప్రారంభం కాగా ఈ కార్యక్రమాన్ని ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, గ్రామీణ సిఐ సూర్యప్రకాష్‌లు జెండా ఊపి ప్రారంభించారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల ప్రాంగణంలో వనమహోత్సవంలో భాగంగా అధికారులు, నాయకులు మొక్కలు నాటారు. ఆయా పలు గ్రామాల్లో 75వ వసంతోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రకాలుగా చేపట్టిన వజ్రోత్సవాలు మండల ప్రజలను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దూలం మంజుల ఎంపిడివో ఎన్.విజయ్‌కుమార్, ఎస్ఐ నార్లాపురం రాజారం వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న పాలకవర్గాలు: స్టాలిన్

## స్వాతంత్ర్య పోరాటంలో ఎఐఎస్ఎఫ్‌ది ఘనమైన చరిత్ర

నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త

స్వాతంత్ర్య పోరాటంలో ఎఐఎస్ఎఫ్‌ది ఘనమైన చరిత్ర అని అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం అశోక్ స్టాలిన్ అన్నారు. నర్సంపేట వాసవి కళ్యాణ మండపంలో బుధవారం ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా 22వ మహాసభలు జరిగాయి. ఈ మహాసభలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం అశోక్ స్టాలిన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా ఎఐఎస్ఎఫ్ 1936 ఆగస్టు 12న ఆవిర్భవించి స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో ఎఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు నిర్వహించి ఎందరో కార్యకర్తల ప్రాణత్యాగాలు అజరామరమని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్గఆన్ని పూర్తిగా విస్మరి ంచి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట ం ఆడుతున్నాయని,నేటి పాలకులు అవంలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు చేయాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యన్ ఎ స్టాలిన్ పిలుపునిచ్చారు. బుధవారం నర్సంపేట పట్టణ కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో ఎఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా 22వ మహాసభలు అట్టహాసంగా ప్రార ంభమయ్యాయి. ఈ మహాసభల సందర్భంగా మొదట మహాసభ ప్రాంగణం వరకు భారీ విద్యార్థి ప్రదర్శన ర్యాలీ నిర్వహి ంచారు. మహాసభల సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జెండాను విశిష్ట అతిథిగా విచ్చేసిన ఎఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు పంజాల రమేష్ చేశారు. అనంతరం జరిగిన ప్రతినిధుల పహాసభలకు అధ్యక్ష వర్గంగా ల్యాదల్ల శరత్,ఇస్స ంపెల్లి సాగర్‌లు వహించారు. ఈ సభలకు మఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ ఎ స్టాలన్ మాట్లాడుతూ ఎఐఎస్ఎఫ్ 1936 ఆగస్టు 12న ఆవిర్భవించి దేశ స్వాతంత్ర్య పోరాటంలో సమరశీల పోరాటాలు నిర్వహించిన దేశంలోనే ఏకైక మొట్టమొదటి విద్యార్థి సంఘమని కొనియాడారు. స్వాతంత్ర్యం అనంతరం విద్యారంగ సమస్యలపై నిరంతర ం ఉద్యమాలు




నిర్వహిస్తు 86 సంవత్సరాలు సుదీర్ఘ పయనమని అన్నారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథులుగా విచ్చేసిన ఎఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు పనాస ప్రసాద్, పంజాల రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ అలుపెరగని పోరాటాలు గావించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పార్థసారథి, జిల్లా నాయకులు శ్రీహరి, హరిష్, రాజ్ కుమార్, సందీప్, బానోతు స్వామి, తరుణ్, రాజు మరియు విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన వేతనాలు పెంచాలి



నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త

పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన వేతనాలు పెంచాలని ఏ ఐ ఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. స్థానిక రాజుపేట గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌ను సందర్శించడం జరిగింది. అనంతరం ఏ ఐ ఎఫ్ డిఎస్ అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య వరంగల్ జిల్లా కార్యదర్శి జున్ను రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం అందించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన వేతనాలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు పేద మధ్య తరగతి చెందినవారు. అలాంటి విద్యార్థులకు నాణ్యత కలిగిన భోజనము అందించాలని అన్నారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వేంకటేష్, రాజేష్, శివ రాఘవి, రాఘవ, తరుణ్, రాకేష్, నందిని పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త

వీఆర్ఏల రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటీ ఆదేశాల ప్రకారం నర్సంపేట తహసిల్దార్ కార్యాలయంలో 17వ రోజు నిరవధిక సమ్మె కొనసాగించారు. బుధవారం వీఆర్ఏల సమ్మెకి మీ సేవ అసోసియేషన్ వారు సంఘీభావం తెలపడం జరిగింది. ఇట్టి సమ్మెను ఉద్ధేషించి నర్సంపేట అసోసియేషన్ సభ్యులు ఊరటి రాజు మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యల సాదన కోసం వీఆర్ఏలు నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకర ం. ప్రభుత్వం వారి సమస్యలను అర్థం చేసుకుని స్వయానా ముఖ్యమంత్రి ప్రగతి భవన్‌లో మరియు రెండు సార్లు అసెంబ్లీలో వీఆర్ఏలందరికీ పే స్కేల్ వర్తింపజెస్తామని మరియు అర్హులైనా వీఆర్ఏలకు ప్రమోషన్స్ కల్పిస్తామని అలాగే 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీఆర్ఏల యొక్క వారసులకు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించడం జరిగింది. కాని నేటికీ ఈ యొక్క హామీలు అమలు చేయకపోవడం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం అని చెప్పవచ్చు. వెంటనే ప్రభుత్వం స్పందించి వీఆర్ఏలకు సీఎం హామీలు అమలు చేయాలని కోరడం జరిగింది. ఇట్టి సంఘీభావానికి మీ సేవ ఆపరేటర్స్, మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, కార్యదర్శి పూర్ణ చందర్, వీఆర్ఏల మండల జేఏసీ చైర్మన్ బిర్రు సునిల్, పురుషోత్తం, కందికొండ అనిల్, ఆలకుంట సురేష్, పెండ్యాల పురుషోత్తం, విజయలక్ష్మి, రమాదేవి, సరిత, స్వప్న మరియు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించాలి

నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త

భారత విద్యార్థి ఫేడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో నల్గొండ జిల్లాలో దాడిని ఖండిస్తూ బుధవారం రాస్తారోకో చేయడం జరిగి ంది. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి అమ్మాయిలకు పూర్తి రక్షణ కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మాయిలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా ఈ రాష్ట్ర ప్రభుత్వం విఫతమైందన్నారు. కేవలం మాటలకు మాత్రమే తప్ప షీ టీమ్స్ ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్త చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే నల్గొండ జిల్లాలో ఓ ప్రేమొన్మాది నవ్య అనే అమ్మాయి పై ప్రేమ పేరుతో రోహిత్ అనే వ్యక్తి దాడి చేయడం చాలా బాధాకరం అన్నారు. వెంటనే అతనిని కఠినంగా శిక్షించాలని అమ్మాయికి మెరుగైన వైద్యం అందించాలనిప్రభుత్తాన్నిడిమాండ్ చేశారు.

# దళిత కాలనీకి దారెక్కడ ?

**రోడ్డుపై నాటేసి నిరసన**

**కాలనీకి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలి**

**బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్‌లాల్**

*వెంకటాపూర్, ఆగస్టు 10, ప్రభాతవార్త :*

దళిత కాలనీలో రోడ్లు నడవ లేకుండా అధ్వాన్నంగా మారాయని, సిసి రోడ్లు వెంటనే ఏర్పాటు చేయాలని బిజెపి వెంకటాపూర్ మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అన్నారు. నర్సింగాపూర్ దళిత కాలనీలో బుధవారం గ్రామస్తులతో కలిసి బురదగా మారిన రోడ్డుపై వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో కనీస రోడ్లు లేకుండా ప్రజలు ఇబ్బంది పాలవుతున్నారని ఆయన పేర్కొన్నారు. బంగారు తెలంగాణ సాధించుకుంటామని తెలిపిన కేసిఆర్ కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని ఆయన అన్నారు. వేలాది కోట్ల రూపాయలు అవినీతి కోసం అవసరం లేకున్న ప్రాజెక్టులకు రీ డిజైన్‌లు చేస్తూ తన కుటుంబాన్ని తరతరాలకు ఇబ్బందులు లేకుండా సాంపాదించడమే కాకుండా రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారులు సైతం ప్రభుత్వానికి కొమ్ము కాస్తున్నారని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షులు తక్కళ్లపల్లి సుమన్ రావు, నాయకులు చెల్పూరు రవి, కారుపోతుల దేవెందర్, తంగళ్లపల్లి శ్రీధర్, సాగర్, సంతోష్, రాజు, సోనా సింగ్, జాటోతు ధరంసింగ్, గంగుల రాజ్ కుమార్, శరత్, కృపాన్వేష్, గ్రామస్థులు పాల్గొనా న్నరు.



# చిన్న మండలాలతో పరిపాలన సౌలభ్యం

**లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించాలి**

**రైతు బంధు సమితి అధ్యక్షులు వీరగాని సాంబయ్య**

*వెంకటాపూర్, ఆగస్టు 10, ప్రభాతవార్త :*

చిన్న మండలాలతో పరిపాలన సుతభతరమవుతుందని రైతు బంధు సమితి లక్ష్మీదేవిపేట అధ్యక్షులు వీరగాని సాంబయ్య అన్నారు. లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిభిరాన్ని ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం చుట్టు ప్రక్కల 15 గ్రామాలు, 7 ఎంపీటీసీలు ఉన్నాయని, అన్ని అర్హత కలిగిన లక్ష్మీదేవిపేటను ప్రభుత్వం వెంటనే మండలంగా ప్రకటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గట్టు కుమారస్వామి, పోలం లక్ష్మణ్, సాధన సమితి నాయకులు తండ రమేష్, అంతటి రాము, ముడిగె రాజ్ కుమార్, గట్టు శ్రీనివాస్, పత్రి దశరథం, నడిగొట్టు సుదర్శన్, అల్లం సమ్మక్క, చెన్న శ్రీను, పత్తి రవి, మధుకర్, శ్రీకాంత్, రాజు, శ్రీనివాస్, రాకేష్, సర్వేషం తదితరులు పాల్గొన్నారు.



# వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరపుకోవాలి

**పల్లెల్లో, పట్టణాల్లో దేశభక్తి ఉట్టిపడాలి**

**ములుగు ఎంపీపీ గంద్రకోట సుధీర్ యాదవ్**

*ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :*

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఎంపీపీ గంద్రకోట శ్రీదేవిసుధీర్ యాదవ్ అన్నారు. ఇంచర్ల గ్రామంలో బుధవారం పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటి మన జాతీయ జెండాలను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దేశ ప్రజల్లో, విద్యార్థుల్లో భక్తి భావం నింపాలని ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమం ఎంతో మంచిదని ఆమె పేర్కొన్నారు. ములుగు మండల వ్యాప్తంగా పాఠశాలల్లో వజ్రోత్సవ వేడుకలను షెడ్యూల్ ప్రకారం జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. పాఠశాలల్లో పిల్లలకు దేశభక్తిని పెంపొందిచే విధంగా దేశభక్తి గేయాలు నేర్పించాలని, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇక్బాల్, సర్పంచులు మోరె రాజయ్య, చంద కుమారస్వామి, ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, నాయకులు మేరుగు సంతోష్, అజారుద్దీన్, ఆక్రమ్, మేరుగు నగేష్, ఒజ్జల కుమారస్వామి, బొంతల వేణు, ఎనగందుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# 15వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

**ప్రజాప్రతినిధులు ఇచ్చిన మాట మరిచారు**

**ఉద్యమానికి సహకరించకపోతే ప్రజాగ్రహం**

**సాధన సమితి నాయకులు మహ్మద్ బాబుల్**

*ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం మల్లంపల్లిని తక్షణమే మండలంగా ప్రకటించాలని మండల సాధన సమితి నాయకులు మహ్మద్ బాబుల్ అన్నారు. మల్లంపల్లి మండలంగా ప్రకటించాలని కోరుతూ చేపట్టిన మండల సాధన సమితి చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి 15వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధన సమితి ఉద్యమ పంథాను ఎన్నుకొని పోరాటం చేస్తుంటే మాట ఇచ్చిన ప్రజాప్రతినిధులు వాయిదాల పద్ధతిలో తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇచ్చిన మాట నిలుపుకోని ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. 20 తేదీ లోపు మండలం తీసుకురాకపోతే ప్రజాగ్రహ కార్యక్రమానికి మండల సాధన సమితి శ్రీకారం చుడుతుందని స్థానిక ప్రజాప్రతినిధులను హెచ్చరించారు. ఈ కార ్యక్రమంలో మండల సాధన సమితి గోల్కొండ రాజు, కాసుగంటి సతీష్ , ఎడ్ల అనిల్ రెడ్డి, కె. సంపత్, అల్లెపు రాజు, మోరి రాజు, లడ్డునూరి రాజశేఖర్, తోటకుమారి శ్రీకాంత్, జింక వేణు, మాచర్ల రాజు, ఇటికాల రాజు, బక్కి నాగరాజు, కందుగుల శివశంకర్, తాళ్లపల్లి సాంబయ్య, కందికొండ రాములు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. అఖిలపక్ష నాయకులు ల్యాద శ్యాం రావు, రాంరెడ్డి, డా. రవి బాబు, గోల్కొండ రవి, ముత్యాల వెంకటేశ్వర్లు, ల్యాద లక్ష్మణ్ రావు, రాజేశ్వర్ రావు, గూడెపు రాజిరెడ్డి, ఎమ్డీ. మోసిను, ఉస్మాన్, గుండెబోయిన ఐలయ్య, బండి బాబు, చంద్ర రమేష్, మంద అరుణ్ కుమార్, వినోద్ కుమార్, గుండెబోయిన ఐలయ్య, బండి బాబు, చంద్ర రమేష్, మంద చింటూ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

# ఎస్సీ వర్గీకరణ చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే

**పార్లమెంట్ సమావేశాల రద్దును నిరసిస్తు ర్యాలీ**

**ఎస్సీ వీర్గకరణ చేయకపోతే మాదిగల ఉసురు తగులుతుంది**

**ఎంఎస్‌పి నియోజకవర్గ కో ఆర్డినేటర్ జన్ను రవి మాదిగ**

*ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :*

ఎస్సీ వర్గీకరణ చేయాల్సిన బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదేనని ఎంఎస్‌పి ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ జన్ను రవి మాదిగ అన్నారు. జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో 20 రోజులుగా రిలే



నిరాహార దీక్ష చేపడుతుంది. దేశ ప్రధానమంత్రి ఆకస్మాత్తుగా పార్లమెంట్ సమావేశాలను రద్దు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగన ఆదేశం మేరకు దీక్షా శిభిరం నుండి ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పుల్లూరి కర్ణాకర్ మాదిగ ఆధ్వర ్యంలో మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కలెక్టర్‌కు ర్యాలీగా వెళ్లి అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్ కు పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జన్ను రవిమాదిగ మాట్లాడుతూ ఎస్సీ కులాలను ఏబిసిడిలుగా వర్గీకరణ చేయడానికి ఒక్క పైసా భారం పడదని, రెండు దశాబ్దాలుగా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీ తీర్మాణం జస్టిస్ ఉషా మెహ్రా కమీషన్ రిపోర్టు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బిజెపి ప్రభుత్వాన్ని బొంద పెడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమా ్మర్పీఎస్ జాతీయన సీనియర్ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ, జిల్లా కో కన్వీనర్ వాసంపల్లి చెంతన్, ఎంఎస్‌పి ములుగు టౌన్ ప్రసిడెంట్ మరాఠీ రవీందర్, నాయకులు పారునందుల శ్రీనివాస్, ఎంఎస్‌ఫ్ నాయకులు సిద్దు మాదిగ, గడ్డం క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బరిగలపల్లి పాఠశాలలో ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

*ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :*

75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకలు బరిగలపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న, సహచర ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థికి ఒక మొక్కను ఇచ్చి నాటించడంతో పాటు విద్యార్థుల్లో దేశభక్తి నింపేందుకు దేశభక్తి గేయాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ గరిగ లత నర్సింగరావు హాజరయ్యారు. సర్పంచ్ మాట్లాడుతూ వజ్రోత్సవం సందర్భంగా విద్యార్థులను దేశభక్తిని పెంపొందిస్తున్న ఉపాధ్యాయులు అభినందనీయులని అన్నారు. ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన నాయకుల త్యాగాలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, శిరీష, గ్రామ పంచాయతీ సిబ్బంది రాజు, శ్రీధర్ లు పాల్గొన్నారు.



# వన మహోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జడ్పీ చైర్మన్

**- స్వాతంత్ర సిల్వర్ జూబ్లీ శిలాఫలకానికి పూలమాల**



**భీమదేవరపల్లి, ఆగష్టు 10, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవ వన మహోత్సవంలో జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంత్ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ పాల్గొన్నారు. బుధవారం సీఎం కేసీఆర్ ఆదేశానుసారం 75 సంవత్సరాల స్వతంత్ర భారత వజ్రోత్సవ స్వప్తాహ వన మహోత్సవంలో ముఖ్య అతిథులుగా హాజరై జిల్లా కలెక్టర్ జడ్పీ చైర్మన్ సంయుక్తంగా మండల కేంద్రంలో 75 మొక్కలు నాటడంతో వన మహోత్సవం ఘనంగా నిర్వహించి అనంతరం 1972లో 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ స్వతంత్ర భారత శిలాఫలకానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి ప్రారంభమైన వజ్రోత్సవ వేడుకలలో భాగంగా షెడ్యూల్ ప్రకారం ప్రతి గ్రామంలో గ్రామ పంచాయితీ నందు వేడుకలు ఘనంగా నిర్వహించాలని ప్రతి పౌరుడు దగ్గర నుంచి ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొనాలని కోరారు. మూడు లక్షల అరవై నాలుగు వేల జాతీయ జెండాలు మన జిల్లాలోని ప్రతి ఇంటికి అవసరం అయ్యాయి వీటిలో లక్షా అరవై పంపిణీ చేయడం జరిగిందని మిగతా జాతీయ జెండాలను ప్రతిగ్రామ పంచాయితీకీ పంపిస్తామని తెలిపారు. షెడ్యూల్



ప్రకారం మన మహోత్సవం తర్వాత ఫ్రీడం రన్ ప్రతి గ్రామంలో నిర్వహించాలని వజ్రోత్సవ ర్యాలీలో విద్యార్థులు యువకులు మహిళలు సామాజిక వర్గాలు భాగస్వాములుకావాలని ఈ నెల 14న సాంస్కృతిక జానపద కార్యక్రమాల ద్వారా ప్రతి గ్రామపంచాయితీలో వజ్రోత్సవ స్వతంత్ర భారత గురించి తెలియజేయాలని తెలిపారు. ఈ నెల 15వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ 16న సామూహిక జాతీయ గీతాలాపన చేయాలని 17న రక్తదాన శిభిరాలు నిర్వహించాలని 18న ఫ్రీడం క ప్ పేరుతో క్రీడల నిర్వాహణ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని 19న వృద్ధాశ్రమాలు అనాథ వరణాలయాల్లో ఆస్పత్రుల్లో పండ్ల స్వీట్‌లో పంపిణీ జరగాలని ఇరవైన దేశభక్తి జాతీయ స్ఫూర్తిని ప్రకటించే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించాలని అధికారులు ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ శ్రీనివాస్ ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జడ్పీటీసీ వంగ రవి ఎమ్మార్వో ఉమా, ఎంపీడీఓ ఎల్. భాస్కర్ ఎంపీఓ నాగరాజ్ ఏపీఓ కుమార స్వామి గ్రామ సర్పంచ్ స్వాతి నాగరాజ్ ముల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరపుకోవాలి

**- పల్లెల్లో, పట్టణాల్లో దేశభక్తి ఉట్టిపడాలి - ములుగు ఎంపీపీ గండ్రకోట సుధీర్ యాదవ్**



**ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఎంపీపీ గండ్రకోట శ్రీదేవిసుధీర్ యాదవ్ అన్నారు. ఇంచర్ల గ్రామంలో బుధవారం పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటి మన జాతీయ జెండాలను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దేశ ప్రజల్లో, విద్యార్థుల్లో భక్తి భావం నింపాలని ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమం ఎంతో మంచిదని ఆమె పేర్కొన్నారు. ములుగు మండల వ్యాప్తంగా పాఠశాలల్లో వజ్రోత్సవ వేడుకలను షెడ్యూల్ ప్రకారం జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. పాఠశాలల్లో పిల్లలకు దేశభక్తిని పెంపొందిచే విధంగా దేశభక్తి గేయాలు నేర్పించాలని, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇక్బాల్, సర్పంచులు మోరె రాజయ్య, చంద కుమారస్వామి, ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, నాయకులు మేరుగు సంతోష్, అజారుద్దీన్, ఆక్రమ్, మేరుగు నగేష్, ఒజ్జల కుమారస్వామి, బొంతల వేణు, ఎనగందుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఠాణాల్లో ప్రకృతి వనాలు

**- వరంగల్ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి**



**వరంగల్ క్రైమ్, ఆగష్టు 10, ప్రభాతవార్త:** 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్ ఠానాల్లో మహోత్సవాలు నిర్వహించారు. బుధవారం కమీషనరేట్ కార్యాలయంలో కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి ప్రాంగణంలో మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో కమీషనరేట్ పరిధిలో పోలీస్ అధికారులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. మొక్కలు నాటడంతో మన బాధ్యత తీరిపోదని, వాటికి నిరంతరం నీటిని అందించాల్సిన బాధ్యత మనపై ఉందని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ అశోక్ కుమార్, అదనపు డీసీపీలు వైభవ్ గైక్వాడ్, పుష్పా, సంజీవ్, ఏసీపీలు నాగయ్య, సురేందర్, ఆర్ఐలు నగేష్, భాస్కర్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వతంత్ర్య వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి

**భూపాలపల్లి, ఆగస్టు10, ప్రభాతవార్త:** స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రతి పౌరుడు పాల్గొని విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆర్మ్‌డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో వన మహోత్సవంను పురస్కరించుకొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 75వ స్వతంత్ర్య భారత వజ్రోత ్సవాలను పురస్కరించుకొని ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున ప్రతి పౌరుడు జాతీయ జండాను ఆవిష్కరించాలని సూచించారు. ఈనెల 11న ఉదయం 6.30 గంటలకు ఫ్రీడం రన్ ఏర్పాటు చేసినందున పెద్ద ఎత్తున పాల్గొనాలని, అదే విధంగా ఈనెల 13న ఫ్రీడం ర్యాలీ, ఉద్యోగస్తులకు ఆటల పోటలు నిర్వహిస్తామని, ఈనెల 15న ఇంటింటికి జండాను ఎగురవేయాలని కోరారు. ఈ కార ్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, డీఎస్పీ రాములు, కిషోర్‌కుమార్, ఇన్ ్సపెక్టర్‌లు పెద్దన్నకుమార్, జానీ నర్సింహులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ మహోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**- జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్**



**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సం॥లు పూర్తవుతున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వతంత్ర భారత వజ్రోత్సవ మహోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని వనమహోత్సరం కార్యక్రమాన్ని జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ ఈ నెల 22 వరకు నిర్వహించే స్వతంత్ర భారత వజ్రోత్సవ మహోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు జనార్ధన్ రెడ్డి, సదానందం, సదయ్య, సిఐలు సతీష్, యాసిన్, సురేష్, లాల్‌బాబు, పూర్ణచందర్, ఫణీందర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఫ్రీడమ్ పార్క్‌ను ప్రారంభం

**-మొక్కలు నాటిన పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**వరంగల్ కలెక్టరేట్, ఆగష్టు 10, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుల గొప్పదనాన్ని నేటి తరానికి తెలియజేయడానికే స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలో ఫ్రీడమ్ పార్కుల ఏర్పాటు, దేశభక్తి సినిమాల ప్రదర్శన, ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ చేస్తున్నామని, 75 ఏండ్ల స్వాతంత్రానికి గుర్తుగా ఫ్రీడమ్ పార్కు ఏర్పాటుతో పాటు 75 రకాలకు చెందిన 5,625 మ ఒక్కలను నాటాం. 15 రోజుల పాటు వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నాం. ప్రజలంతా వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గోపి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## పందికుంట ఫారెస్టులో మొక్కలు నాటిన ఎస్పీ



**ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :** 75వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని ములుగు మండలంలోని పందికుంట గ్రామ శివారులోని రిజర్వు ఫారెస్టు లో ములుగు ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ నేతృత్వంలో బుధవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎఎస్పీ సుధీర్ ఆర్ కేకాన్, సిఐ ఎస్‌బి, ఎస్ఐ ఓంకార్ యాదవ్ అటవీశాఖ అధికారులు డిఎఫ్ఓ, ఎఫ్ఆర్ఓ, సర ్పంచ్ పసుల సాంబయ్య, ఉపసర్పంచ్ కోమురారెడ్డి, వార్డు సభ్యులు కొలిపాక సాంబయ్య, మురహరి శ్రీను, గోదల లత, లింగారెడ్డి, నూనిగుంట ఉమ, దోమల అనూష, రైతుసేవా రైతులు గోదల రాజేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీడమ్‌రన్‌లో పాల్గొని జాతీయసమైక్యతను చాటాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

**జనగామ టౌన్, ఆగస్టు10, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని ప్రజలందరు స్వచ్ఛందంగా ఫ్రీడం రన్‌లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య బుధవారం ఒక ప్రకటనద్వారా పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ నుంచి ఉదయం 6గంటలకు ప్రజలంతా ఫ్రీడం రన్‌లో పాల్గొని జాతీయ పతాకాంతో బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ చౌరస్తా వరకు చేరుకోవాలన్నారు. ఆ సమయంలో పోలీస్ శాఖ భద్రత దృష్ట్యా ట్రాఫిక్‌ను నియంత్రించాలన్నారు. విద్యార్థులు ఈరన్‌లో పాల్గొనరాదని పేర్కొన్నారు.

# స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలలో .. వన మహోత్సవం

**- మొక్కలు నాటిన ఏఎస్పీ అశోక్ కుమార్**






**ఏటూరునాగారం, ఆగస్టు 10, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక పోలీసులు వనమా మహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఏఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి కాలుష్య రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ కిరణ్ కుమార్, ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విస్తృతంగా చెత్త సేకరణ చేసిన సిబ్బందికి సన్మానం

**- నగర మేయర్ గుండు సుధారాణి**



**వరంగల్, ఆగష్టు 10, ప్రభాతవార్త:** విస్తృతంగా చెత్తసేకరణ చేసిన సిబ్బందిని బల్దియా తరుపున సన్మానిస్తామని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం ప్రధాన కార్యాలయంలో మహానగర పాలక సంస్థ, ఐటీసీ వావ్ ఈశ్రీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా స్వచ్ ఆటో డ్రైవర్‌కి జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమానికి కమీషనర్ ప్రావీణ్యతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 75 సంవత్సరం స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటి మీద జెండా ఉండాలని సంకల్పించి సుమారు కోటి 20 లక్షల జెడాలు పంపిణీ చేయడానికి ఏర్పాటు చేయడం జరిగిందని, నగర వ్యాప్తంగా 19 పొడి చెత్త సేకరణ కేంద్రాల నుంచి ఎక్కువ చెత్త సేకరించిన సిబ్బందిని గుర్తించి సన్మానించిన ఐటీసీ వావ్ వారి సంకల్పం అభినందనీయం అని బల్దియా తరుపునుంచి త్వరలో ఎలాంటి వారిని గుర్తించి సన్మానించడం జరుగుతుందని తెలిపారు. సిబ్బంది చెత్త సేకరణకు వెళ్లే క్రమంలో ప్రతిఇంటిపై జాతీయ జెండా ఉండేలా అవగాహణ కల్పించాలని, నగరాన్ని శుభ్రంగా ఉంచడంలో సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ గోల్కొండ శ్రీను, కరుణాకర్, ఐటీసీ వావ్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కిరణ్; ఫీల్డ్ కో ఆర్డినేటర్ పవన్, డిఆర్ సిసి ఆపరేటర్స్, స్వచ్ఛ్ ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.




## వజ్రోత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- జడ్పీ చైర్మన్ మారపెల్లి సుధీర్‌కుమార్**



**ఎల్కతుర్తి, ఆగష్టు 10, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశానికి హాజరైన హన్మకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్ ఈ సందర్భ:గా హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు భారతదేశం కోసం కొట్లాడి తెచ్చుకున్నామని అలాగే తెలంగాణను కూడా తెచ్చుకున్నందుకు 75 సంవత్సరాల వజ్రోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రతి గడపగడపకు జెండాలను ఎగరవేసి జెండా పండుగలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి మండల ఆఫీస్‌లో 75 మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ఈనెల 10 నుంచి 22 వరకు జెండా పండగలను ఏర్పాటు చేసుకొని వజ్రోత్సవాలు ఘనంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి తెలంగాణ బిడ్డ ఉద్యోగస్థులు మేధావులు నాయకులు ఈ పండగను విజయవంతం చేసి సంబరాలు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్, ఎంపీపీ మేకల స్వప్న, స్పెషల్ ఆఫీసర్ సబితా తహశీల్దార్ రవీందర్ రెడ్డి, ఎంపీడీఓ తూర్పాటి సునీత వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బూర్గుల రామారావు ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజుయాదవ్, ఐసీడీఎస్ సీడీపీఓ స్వరూప సూపర్వైజర్ పద్మ, ఎంపీటీసీలు ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

## జాతీయజెండాను ప్రతి భారతీయుడు గౌవరించాలి

**- కేంద్ర సాహిత్య అవార్డు పురస్కార గ్రహీత అంపశయ్య నవీన్**

**వరంగల్, ఆగష్టు 10, ప్రభాతవార్త:** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై మూడు రోజుల పాటు జాతీయ జెండా ఎగురవేయడం ప్రతి భారతీయ పైరుడు గర్వంగా భావించాలని కేంద్ర సాహిత్య అవార్డు పురస్కార గ్రహీత అంపశయ్య నవీన్ అన్నారు. బుధవారం ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అధ్యక్షతన నగరంలోని వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ జెండా విషయంలో అత్యంత గౌరవ మర్యాదలతో ప్రతి పౌరుడు వ్యవహరించాలని ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా చట్ట ప్రకారంజెండాలోని కాషాయ వర్ణం పైకి వచ్చేలా ఎగరవేస్తూ జండాను ఎగరవేయాలని వీధులలో ఎగరవేసేటప్పుడు జాతీయ జెండాకు సమానంగా కానీ ఎత్తులో గాని ఏ విధమైన ఇతర జెండాలు ఉండకుండా జాగ్రత్త వహించాలని అలాగే జాతీయ జెండా మీద ఏవిధమైన వ్రాతలు కానీ సంతకాలు చేయడం కానీ చేయకూడదని జెండాను ఇష్టం వచ్చినట్లు మలవడం నలపటం చేయకుండా జెండాను ఎప్పుడు నిలువుగానే ఎగరవేయాలని అడ్డదిడ్డంగా కర్రలకు విదునయత్ స్థంబాలకు కట్టకూడదని ఉద్దేశపూర్వకంగా జండాను అగౌరవ పరచడం చట్ట ప్రకారం నేరమన్నారు. నగర పౌరులంతా ఈ విషయాలను గుర్తు పెట్టుకోవాలని ఈ జెండా పండుగను బాధ్యతతో సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించారు. ప్రేరణ స్వచ్ఛంద సంస్థ పెండ్లి ఉపేందర్ రెడ్డి, నేను సైతం ఫౌండేషన్ సాగంటి మంజుల ఆలయం ఫౌండేషన్ పరికిపళ్ల వేణు, లయన్స్ క్లబ్ ఆఫ్ ఎథిక్స్ డాక్టర్ ఒడితెల రాము తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి

**-ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు -మొక్కలతో 75వ ఫ్రీడమ్ పార్క్ ప్రదర్శన**

**ఐనవోలు,ఆగస్టు10,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని ఎ ంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు కోరారు. బుధవారం మండలంలోని పున్నేలు క్రాస్ రోడ్డు వద్ద మండల పార్టీ అధ్యక్షులు శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికిముఖ్య అతిథిగా ఎంపీపీ మార్నేని మధుమతి హాజరై ఫ్రీడమ్ పార్క్‌ను ఏర్పాటు చేసి మొక్కలు నాటారు. ఈ సందర్బ ంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎందరో సమర యోధుల పోరాటాల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రమన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగర వేసి దేశభక్తిని చాటలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో–ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్ అలీ, ఎంపీడీవో వెంకటరమణ, మండల ప్రత్యేక అధికారి నాగేశ్వర్‌రావు, ఏపివో నక్క కుమారస్వామి, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కెలపల్లి చందర్‌రావు, మల్లన్న ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సంపత్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్‌గౌడ్, నియోజవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, కొమలత, యూత్ అధ్యక్షులు మరుపట్ల నరేష్, ఎస్టీ, బిసి సెల్ అధ్యక్షులు పల్లకొండ సురేష్, విజయభాస్కర్, సర్పంచ్ కత్తి దేవేందర్, సూరయ్య, సింగారపు రాజు, ఎక్సైజ్ ఎస్సై సరిత, అధికారులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా వన మహోత్సవం



**పోచమ్మమైదానం, ఆగష్టు 10, ప్రభాతవార్త:** గ్రేటర్ వరంగల్ మహానగరం 23వ డివిజన్‌లో స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా వన మహోత్సవ కార్యక్రమం చేపట్టారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు అవుతున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజుల పాటు నిర్వహిస్తున్న స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సూచనల మేరకు వన మహోత్సవం (మొక్కలు నాటే) కార్యక్రమంలో భాగంగా 23వ టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ ఆధ్వర్యంలో కొత్తవాడలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా యెలుగం లీలావతి సత్యనారాయణ మాట్లాడుతూ ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజున 23వ డివిజన్ ప్రజలు తమ తమ ఇంటి మీద జాతీయ జెండాను ఎగరవేయాలని డివిజన్‌ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు భాషకార్ల హరిక్రిష్ణ పటేల్, యాదవ కుల సంఘం నాయకులు ఏల్లుల అంజయ్య యాదవ్, 23వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కర్రే రవి, సల్ల కుమార స్వామి, చింతల శ్రీను, ఆడెపు రాములు, తుమ్మ కన్నయ్య ఎండీ రహీం, సత్యం, మహిళలు, ఆడేపు లత, ఆడేపు కనకలక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జేఎంజే కళాశాలలో హరితహారం

**మొక్కలను నాటిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు**

**ధర్మసాగర్, ఆగష్టు 10, ప్రభాతవార్త:** మండలంలోని కరుణాపురం జెఎంజే కళాశాలలో హరితహారం కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సంపెల్లి అనిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ విజయ మాట్లాడుతూ చెట్లే మానవ, జీవ మనుగడకు ఆధారమని వీటిని పెంచి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రతి ఒక్కరు ఒక్కొక్క మొక్క చొప్పున నాటి పర్యావరణ హితులు కావాలని కోరారు. అలాగే కళాశాల అధ్యాపకులు రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇది అందరి బాధ్యత అని, దీనిఇన ఒక ఉద్యమంగా చేపట్టి తెలంగాణను దేశంలో మొదటి స్థానంలో తీసుకురావాలని, దీని కోసం ప్రతి వాలంటీరు తన చుట్టూ ప్రక్కల వారు కూడా చెట్లు నాటేలా అవగాహణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## ధర్మసాగర్ పోలీస్ ఆధ్వర్యంలో ఘనంగా వనమహోత్సవం

**-స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలలో భాగంగా వన మహోత్సవం**

**-పోలీస్టేషన్ ఆవరణలో 750 మొక్కలు నాటిన పోలీసులు**

**-ముఖ్యఅతిథిగా హాజరైన సీపీ తరుణ్ జోషి ఎమ్మెల్యే రాజయ్య**



**ధర్మసాగర్, ఆగష్టు 10, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అవుతున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజుల పాటు నిర్వహిస్తున్న స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్‌కమీషనరేట్ పరిధిలోని కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ సూచనల మేరకు ధర్మసాగర్ సీఐ ఒంటేరు రమేష్ ఆధ్వర్యంలోఘనంగా వనమహోత్సవంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో 750 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా వరంగల్ సీపీ ఐపీఎస్ తరుణ్ జోషి, స్టేషన్ ఘన్‌పూర్‌ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి హాజరై పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలునాటీ వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ..జాతీయ జెండా విషయంలో అత్యంత గౌరవ మర్యాదలతో ప్రతి పౌరుడు వ్యహరించాలని ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా చట్ట ప్రకారం జెండాలోని కాషాయవర్ణం పైకి వచ్చేలా ఎగరవేస్తూ జెండాను ఎగరవేయాలని వీధుల్లో ఎగరవేసేటప్పుడు జాతీయ జెండాకు సమానంగా కానీ ఎత్తులో గాని ఏ విధమైన ఇతర జెండాలు ఉండకుండా జాగ్రత్త వహించాలని అలాగే జాతీయ జెండా మీదగ ఏవిధమైన వ్రాతలు కానీ సంతకాలు చేయడం కానీ చేయకూడదని జెండాను ఇష్టం వచ్చినట్లు మలవడం నలపడం చేయకుండా జెండాను ఎప్పుడూనిలువుగానే ఎగరవేయాలని అడ్డదిడ్డంగా కర్రలకు విద్యుత్ స్థంబాలకు కట్టకూడదని ఉద్ధేశపూర్వకంగా జెండాను అగౌరవ పర్చడం చట్ట ప్రకారం నేరమన్నారు. నగర పౌరులంటా ఈ విషయాలను గుర్తు పెట్టుకోని జెండా పండగను బాధ్యతతో సంతోషంగా నిర్వమించుకోవాలని సూచించారు. అంతకుముందు డీసీపీ అశోక్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్, ఎంపీపీ కవిత, స్థానిక సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రజిని, స్టేషన్ ఘన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జారి రాజు, వరంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలేరు కరంచంద్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తాటికాయల సర్పంచ్ పెసరు రమేష్, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్సై సాయిబాబు, మండల పార్టీ అధ్యక్షులు, మల్లక్‌పల్లి సర్పంచ్ మునిగాల రాజు, సర్పంచ్‌లు కర్ర సోమిరెడ్డి, కవిత స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ జాతీయ జెండా పంపిణీ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్

**పోచమ్మమైదానం, ఆగష్టు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజుల పాటు నిర్వహిస్తున్న స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశాల మేరకు 28వ డివిజన్ కార్పోరేటర్ గందే కల్పన నవీన్ ఆధ్వర్యంలో సంతోష్ మాత కాలనీ, ఎన్టీఆర్ నగర్ కాలనీలలో స్వయంగా కార్పోరేటర్ ఇంటింటికి తిరిగి ఆరు పూల మొక్కలను, జాతీయ జెండాను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు పోరాడిన త్యాగమూర్తులను స్మరించుకుంటూ మన దేశానికి స్వాతంత్రం వచ్చి ఈ ఆగస్టు 15కు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి ఇంటా మొక్కలు నాటి మువ్వన్నెల జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు బోయిని రవి వర్మ, స్వామి మల్లబోయిన సత్యనారాయణ, బాగల్ కళ్యాణ్, ఆర్ప్ జయశ్రీ, జవాన్ శ్రీనివాస్, టీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## పర్యావరణ పరిరక్షణకు కృషి

### - ప్రతీ ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేయాలి

*రఘునాథపల్లి, ఆగస్టు10, ప్రభాతవార్త:*
ప్రతీ ఒక్కరు మొక్కలునాటాలని నాటిన మొక్కల పరిరక్షణకు కృషిచేస్తున్నట్లు జాతీయ దినోత్సవ రోజున ప్రతీ ఒక్కరు తమతమ ఇంటిపై



మువ్వన్నెల జెండాను ఎగురవేయాలని ఎస్ఐ వీరేందర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో 75మొక్కలనుపోలీసులు నాటారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ప్రకృతి హరిత దీక్షలో చేరి మొక్కలను నాటి వాటి పరిరక్షణలో భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 8నుంచి 22వరకుజిల్లా వ్యాప్తంగా దేశ సమైక్యతను దోహదపడే అనేక కార్యక్రమాలు పోలీస్‌శాఖ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ వెంక్న, శ్రీను, రాజు గణపురం, రాజేందర్‌రెడ్డి, వీరన్న పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ మండల మహిళా ఇన్‌చార్జిగా కృష్ణవేణి

*లింగాలఘణపురం, ఆగస్టు10, ప్రభాతవార్త:*
లింగాలఘణపురం మండలంకు చెందిన వసపోతుల కృష్ణవేణిని టీఆర్ఎస్‌పార్టీ లింగాలఘణపురం మండల మహిళా ఇన్‌చార్జిగా నియమిస్తూ



నియామక పత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అందించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కృష్ణవేణికి నియామక పత్రాలుఅందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా కృష్ణవేణి తనను మండల మహిళా ఇన్‌చార్జిగా నియమించిన ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో మండలపార్టీ సమన్వయ కర్త, దిశకమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ, ఎస్సీ ఉపకులాల జిల్లా అధ్యక్షులు మారపాక మనోహర్, శ్రీనివాస్, గుగ్గిళ్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## 20వార్డులో ఇంటింటికి జెండాలు పంపిణీ చేసిన జూకంటి లక్ష్మీశ్రీశైలం

*జనగామ టౌన్, ఆగస్టు10, ప్రభాతవార్త:*
75 స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఇంటింటికి జెండాలను పంపిణీ చేసినట్లు 20వ వార్డు కౌన్సిలర్ జూకంటి లక్ష్మీ శ్రీశైలం తెలిపారు. స్వతంత్ర దినోత్సవ వజ్రోత్సవాల సందర్భంగా బుధవారం పట్టణంలోని 20 వార్డులో స్థానిక కౌన్సిలర్‌జూకంటి లక్ష్మీ శ్రీశైలం ఆధ్వర్యంలో ఇంటింటికి జాతీయపతాకాలను అందించారు. ఈసందర్భంగా పతాకాల ఆవిష్కరణపట్ల వారికి నియమ నిబంధనలు తెలుపుతూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డిఈ రవి, మున్సిపల్ సిబ్బంది కన్నారపు కృష్ణ, వాసు, ఆర్తి, విజయ, అంగన్‌వాడీ టీచర్ వేముల స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు జాతీయజెండాను గౌరవించాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

*స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు10, ప్రభాతవార్త:*
75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో బుధవారంస్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75వ స్వాతంత్ర వజ్రోత్సవాల కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలు దిగ్విజయం చేయాలని కోరారు. గ్రామపంచాయతీ నిధులతో ప్రతీ ఇంటికి జెండాను పంపిణీ చేసి ప్రతీ ఇంటిమీద జెండా ఎగరాలని జెండా కిందపడకుండా చూడాలన్నారు. జాతీయ జెండాను ప్రతీ ఒక్కరు గౌరవించాలని జెండావిషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆగస్టు 15న జెండా ఎగురవేయగానే గ్రామంలో వాహనాలపై వెళ్లేవారు గ్రామంలోని ప్రతీ ఒక్కరు నిలబడి జెండావందనం చేస్తూ జనగనమన పాడాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖగట్టయ్య, ఏసీపీ రఘుచందర్, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఇన్‌చార్జి ఎంపీడీవో కృష్ణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, గుర్రం రాజు, జిల్లా నాయకులు నెలమంచ అజయ్‌రెడ్డి పాల్గొన్నారు.



## వాటర్‌షెడ్ కమిటీని ఏర్పాటు చేయాలి

### - ఇప్పగూడెం గ్రామ రైతులు వినతి

*స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు10, ప్రభాతవార్త:*
వాటర్‌షెడ్ పథకం మార్గదర్శకాలను అనుసరించి తక్షణమే గ్రామసభ జరిపి పారదర్శకంగా కమిటీ ఏర్పాటుచేయాలని కోరుతూ మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన రైతులు బుధవారం కలెక్టర్‌కు, డీఆర్‌డీఏలకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వాటర్‌షెడ్ నిర్మాణం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మండలంలోని పలు గ్రామాలను ఎంపికచేసింది. అందులో భాగంగా ఇప్పగూడెం గ్రామం కూడా ఎంపికైంది. ఈవాటర్‌షెడ్ పథకాన్ని అమలు చేసేందుకు గ్రామసభ నిర్వహించి కమిటీ వేయాల్సి ఉంది. ఆ కమిటీ ఏర్పాటుకు గత నెలన్నర కాలంలో రెండుసార్లు అధికారులు ప్రయత్నంచేసి విఫలం అయ్యారు. కొందరు వ్యక్తులు తమ పలుకుబడిని ఉపయోగించి వాటర్‌షెడ్ కమిటీ ఏర్పాటుకు జరగాల్సిన గ్రామసభ జరగకుండానే సభ్యుల ఎంపికచేసేందుకు తమదైన రీతిలో వ్యవహరించడం వల్ల ఆ ప్రయత్నం విఫలమైంది. కేంద్రప్రభుత్వం ఉదాత్త లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఈ పథకం అమలుకు నిబంధనల ప్రకారం గ్రామసభ జరిపి అర్హులతో కమిటీ వేయాలని రైతులు కోరారు. కావున జనగామ జిల్లా కలెక్టర్, డీఆర్‌డీఏ వెంటనే స్పందించి జోక్యం చేసుకుని క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వ్యక్తుల ప్రయోజనం కోసం జరుగుతున్న ప్రయత్నాలను నిలువరించాలని రైతులు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కత్తుల కట్టయ్య, గట్ల మల్లారెడ్డి, ఎంపీటీసీ గండి విజయలక్ష్మీ, కొడెపాక యాకయ్య, ఒట్టె రత్నాకర్‌రెడ్డి, కుర్ర ఉప్పలయ్య, గొడుగు రాజు, పల్లెరవీందర్, పొలాసు పరమేశ్వర్ పాల్గొన్నారు.



## వజ్రోత్సవాలపై ఆకట్టుకునే చిత్రం

*జనగామ, ఆగస్టు10, ప్రభాతవార్త:*
స్వతంత్ర భారత వజ్రోత్సవాలు పలు సంస్థలు సంఘాలు ఘనంగా నిర్వహించుకుంటున్నాయి. భారతావనికీర్తి పతాకం ప్రాముఖ్యతను చిన్నపెద్ద తమకు తోచిన రీతిలో వ్యక్తపరుస్తున్నారు. జనగామ పట్టణంలోని ఎస్‌పీఆర్ పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థి శేషత్వం రఘురాం తన చిత్రకళ ద్వారా వజ్రోత్సవాల ప్రాముఖ్యతను ఆకర్షించేలా గీసిన ఛాయచిత్రం ఆకట్టుకుంది. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు రఘురాంను అభినందించారు.






## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైనవిద్య

*జఫర్‌గడ్, ఆగస్టు10, ప్రభాతవార్త:*
ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని జఫర్‌గడ్ జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జఫర్‌గడ్ మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ హిమ్మత్‌నగర్ స్కూల్‌ను జడ్పీటీసీ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులకు బోధించేటప్పుడు తప్పనిసరిగా బోధనోపకరణాలను ఉపయోగించి బోధించాలని, అదేవిధంగా పాఠం చెప్పుటప్పుడు తప్పనిసరిగా వాటికి బేసిక్స్ ముందుగా అందించాలని, తద్వారా విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోగలరని, అదేవిధంగా విద్యార్థులకు సృజనాత్మకతను పెంపొందించే విధంగా గైడ్ చేయాలని, విద్యార్థులు తప్పనిసరిగా ఇంగ్లీష్‌లో మాట్లాడటం నేర్చుకోవాలని, విద్యార్థులను, వారికి ఇష్టమైన రంగంలో గుర్తింపు వచ్చేవిధంగా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, వైస్ ఎంపీపీ కనకయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జి పసునూరి మహేందర్‌రెడ్డి, సర్పంచ్ అశోక్, ఎంపీటీసీ నీలమ్మ, మార్కెట్ డైరెక్టర్ పెంతల రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ నాయిని నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని కాపాడాలి

*పాలకుర్తి, ఆగస్టు10, ప్రభాతవార్త:*
మండలకేంద్రంలో సర్వే నంబర్ 566లోని ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా అట్టిభూమిని కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలో ప్రభుత్వ భూమి 78ఎకరాలు ఉన్నదని, అట్టి భూమిలో కొంత దళితులకు ఇవ్వగా కొంత భూమి పాలకుర్తి, జనగామ వెళ్లే రోడ్డుకు పోను సబ్‌స్టేషన్ నిర్మాణం కూడా చేయడం జరిగిందన్నారు. ఇంకా 11ఎకరాల ప్రభుత్వ భూమి మిగిలి ఉందని, ఇట్టి భూమి అన్యాక్రాంతానికి గురవుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దీనికారణంగా కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమి దుర్వినియోగం అవుతుందని, ఇండ్లు, స్థలాలు లేక ఎంతోమంది పేదలు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం వీరికి ఇళ్లస్థలాలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ భూములపై అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తిగా విచారణ చేసి మిగిలిన 11 ఎకరాల భూమికి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ భూమిని కాపాడాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సింగారపు రమేష్, బొట్ల శేఖర్, మండల కార్యదర్శి మాచర్లసారయ్య, నాయకులు వెంకన్న, రమేష్, సోమన్న పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన బిల్లులను విడుదల చేయాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్, కిరణ్**

**-ఎస్ఎఫ్ఐ పోరుయాత్ర బృందం డిమాండ్**



*మహదేవపూర్, ఆగస్టు 10, ప్రభాతవార్త*

మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ పోరుయాత్ర బృందం డిమాండ్ చేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అడప సంతోష్, దామెర కిరణ్ మాట్లాడుతూ..మార్చి నెల నుండి ఇప్పటి వరకు 6మాసాల పాటు మధ్యాహ్న భోజన బిల్లులు రాక మధ్యాహ్న భోజన కార్మికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, దీంతో వారి దగ్గర డబ్బులు లేక పుస్తే మట్టెలు సైతం తాకట్టు పెట్టి విద్యార్థులకు భోజనం అందించాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనంకు ప్రతి విద్యార్థికి రూ.50 చొప్పున బిల్లు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు వచ్చి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కంప్యూటర్ ఉపాధ్యాయులను నియమించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్, అటెండర్స్ లేక విద్యార్థుల తరగతి గదులు వారే ఊడ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇంగ్లీష్ మీడియం అందిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు మాసాలు దాటినప్పటికీ ఇప్పటి వరకు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించకపోవడం, మౌళిక వసుతలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు సంపత్ రెడ్డి, కిషోర్, రాజు, బొడ్డు స్మరన్ ఉన్నారు.

## కాటారం వార్త

# బాధిత కుటుంబానికి పరామర్శ

*కాటారం, ఆగస్టు 10, ప్రభాతవార్త*



మండలంలోని ఆదివారంపేట గ్రామానికి చెందిన ఆదివాసీ రాష్ట్ర నాయకుడు కుడిమేత సమ్మయ్య దొర ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బుధవారం టిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు డా.అలుబాక సుజాత, టిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షురాలు అయిత శకుంతల పరామర్శించి ఓదార్చారు. ఈసందర్భంగా మృతుని చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో టిఆర్ఎస్ నాయకులు రత్నం రమేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్‌పి

*మహముత్తారం, ఆగస్టు 10, ప్రభాతవార్త*



మహముత్తారం పోలీస్ స్టేషన్‌ను బుధవారం కాటారం డిఎస్పి బోనాల కిషన్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్‌లో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా పోలీస్ సిబ్బంది విధి నిర్వాహణ గూర్చి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈతనిఖీల్లో డిఎస్పి వెంట కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్ఐ జె.రమేష్ మరియు సిబ్బంది ఉన్నారు.

# వన మహోత్సవ వేడుకలను ప్రారంభించిన ఎంపిపి

*మహదేవపూర్, ఆగస్టు 10, ప్రభాతవార్త*



75వ స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం మహదేవపూర్ మండలకేంద్రంలోని మండల పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవ వేడుకలను ఎంపిపి బి.రాణిబాయి-రామారావు ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో, జాతీయ రహదారికి రెండు ప్రక్కల, కళశాల ఆవరణలో మొక్కలు నాటారు. జూనియర్ కళశాలలో అధ్యాపకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో కలిసి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జెడ్పీటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, అటవీ శాఖ రేంజ్ అధికారిణీ కమల, ఎస్ఐ రాజ్‌కుమార్, సర్పంచ్ శ్రీపతి బాపు, ఏపిఎం రవీందర్, ఎంపిఓ ప్రసాద్, ఏపిఓ రమేష్, డా.చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రం పునఃప్రారంభం

*మహముత్తారం, ఆగస్టు 10, ప్రభాతవార్త*



మహముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం-2ను స్థానిక సర్పంచ్ దూలం మల్లయ్య గౌడన ఆధ్వర్యంలో మహదేవపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి పునఃప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ మమత, ఉపసర్పంచ్ మీన-బాపు, అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, స్వప్న, రాజ సమ్మక్క, లక్ష్మీ, వార్డు సభ్యులు జి.శ్రీనివాస్, ఏఎన్ఎం సంధ్య, అంగన్‌వాడీ ఆయాలు, అన్న రమేష్, ఆరే చేరాలు, సిహెచ్ సంజీవ్, జగపతి రావు, కే.రవీందర్, పంచాయతీ సిబ్బంది మరియు పిల్లలు పాల్గొన్నారు.

# నేటి 2కె రన్‌ను విజయవంతం చేయాలి

*కాటారం, ఆగస్టు 10, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని యువత, నాయకులు, మహిళలు, అధికారులు అందరూ నేడు నిర్వహించనున్న 2కె రన్‌ను విజయవంతం చేయాలని పోలీస్ శాఖ బుధవారం ప్రకటనలో పేర్కొంది. 75వ స్వాతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకొని ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌ను పురస్కరించుకొని 2కె రన్‌ను నిర్వహించడం జరిగిందని, కావున అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# విఆర్ఏలకు హమాలీల సంఘీభావం

*కాటారం, ఆగస్టు 10, ప్రభాతవార్త*

గత 17రోజులుగా విఆర్ఏలు నిరవధిక సమ్మె చేపడుతున్న కానీ ప్రభుత్వంలో ఇసుమంతైనా కనికరం రాలేదని హమాలీ సంఘ నాయకులు అన్నారు. బుధవారం కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మెకు హమాలీ సంఘం నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. హమాలీ సంఘం మండల అధ్యక్షుడు అక్కపాక లింగయ్య మాట్లాడుతూ..విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, బడుగుబలహీన వర్గాలకు చెందిన విఆర్ఏల జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు. విఆర్ఏల సమ్మెకు ఎళ్లవేళలా మద్ధతుగా ఉంటామన్నారు. అదేవిధంగా నిరవధిక సమ్మె శిబిరం వద్ద విఆర్ఏలతో హమాలీ సంఘం నాయకులు సహపంక్తి భోజనాన్ని చేసిన అనంతరం పే స్కేలు బతుకమ్మను తయారు చేసి బతుకమ్మ ఆడి వినూతన్న రీతిలో నిరసన తెలిపారు. ఈనిరసన కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు దుర్గం మల్లయ్య, దుంపల మల్లయ్య, కొర్రల లచ్చయ్య మరియు విఆర్ఏలు పాల్గొన్నారు.



# దేశం కోసం త్యాగాలు చేసిన పార్టీ 'కాంగ్రెస్'

*కాటారం, ఆగస్టు 10, ప్రభాతవార్త*

దేశం కోసం, ధర్మం కోసం అంటూ ప్రజాస్వామ్యాన్ని చంపేస్తున్నారని, దేశం కోసం త్యాగాలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ప్రజలకు న్యాయమైన పాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రజలకు న్యాయమైన పాలన అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత పేరుతో ఏఐసిసి పిలుపుమేరకు ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు పాదయాత్ర రెంవడ రోజులో భాగంగా బుధవారం కాటారం మండలంలోని ఇప్పలపల్లి, జాదరావుపేట, కటుకుపల్లి, వీరాపూర్, ఒడిపిలవంచ గుమ్మళ్లపల్లి, పరికిపల్లి, ఆదివారంపేట వరకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ప్రజల కోసం పాలన చేస్తే ప్రజలు ఎన్నుకొన్న శాసన సభ్యుల చేత రాజీనామా చేయించి, ఉప ఎన్నికలు తేవడమే ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. మోసాలతో, అవినీతితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన చేస్తున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పాదయాత్రలో ప్రజలకు నిజానిజాలను తెలియజేస్తున్నామన్నారు. 75ఏండ్ల స్వాతంత్ర్య భారతవనిలో ఎన్నో త్యాగాలను చేసి స్వాతంత్ర్యన్ని తెచ్చి దేశ ప్రజలకు సుభీక్షమైన పాలనను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దమన రీతికి ప్రజలే రాబోయే కాలంలో గుణపాఠం చెబుతారని అన్నారు. ఈపాదయాత్రలో సర్పంచ్‌లు తెప్పెల దేవేందర్ రెడ్డి, వేమునూరి రమేష్ రెడ్డి, కోడి రవి కుమార్, ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్ప రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, ఓంసింగ్, బొడిగె రాజీరు,జాగరి రాజబాపు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫ్రీడమ్ పార్కు ఏర్పాటు..

*మహముత్తారం, ఆగస్టు 10, ప్రభాతవార్త*

మహముత్తారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీలో స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా పాఠశాల ఆవరణలో సర్పంచ్ మందల లత రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఫ్రీడమ్ పార్కును ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కాటారం డిఎస్పి బోనాల కిషన్, సిఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్ఐ రమేష్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఎంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్, ఎంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి మల్లిఖార్జున్, రైతుబంధు మండల అధ్యక్షుడు మందల రాజిరెడ్డి, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# దేశ సమగ్రతకు పాటుపడిన పార్టీ

మొగుళ్ళపల్లి,ఆగష్టు10,ప్రభాతవార్త

దేశ సమగ్రతకు పాటుపడిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ఘనమైన చరిత్ర ఉందని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారయణ రావు అన్నారు. బుదవారం ఆజాదికి పాదయాత్ర 2వరోజు మండలంలోని ముల్కలపల్లి, కోర్కిశాల గ్రామాల్లో కోనసాగింది. ఈ సందర్భంగా..సత్యనారయణ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామమంతా కాంగ్రెస్ ద్వారానే కొనసాగిందని, పోరాటంలో అత్యధికంగా ప్రాణాలు కోల్పోయింది కాంగ్రెస్ వాదులేనన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమ ఆలోచనలను ప్రజలకు తెలియజేయడానికి పాదయాత్రను




చేపట్టినట్టు తెలిపారు. పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండలపార్టీ అద్యక్షుడు ఆకుతోట కుమార స్వామి, తక్కళ్ళపల్లి రాజు, పోలినేని లింగరావు, మండ రవిందర్‌గౌడ్, బండి సుదర్శన్ గౌడ్, రఫి, ప్రసాద్, ఒదెలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాటారంలో ఫ్రీడమ్ పార్కు ఏర్పాటు

కాటారం, ఆగస్టు 10, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం కాటారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఫ్రీడమ్ పార్కును ఏర్పాటు చేశారు. 75వ స్వతంత్ర భారత్ వజ్రోత్సవ సంబరాలలో భాగంగా వనమహోత్సవంలో ఫ్రీడమ్ పార్కును ఏర్పాటు చేసి మొక్కలు నాటారు. యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, యంపిఒ యం.మల్లిఖార్జున్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రాజశేఖర్, ఉపాధ్యాయులు మీసా రాజమల్లయ్య, నరివెద్ది సత్యం, జయరాజ్, పంచాయతీ కార్యదర్శి షగీర్ ఖాన్, మండల విద్యావనరుల కేంద్రం మిస్ కో–ఆర్డినేటర్ గద్దల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సంహపక్తి బోజనంతో విఅర్ఏల నిరసన

మొగుళ్ళపల్లి,ఆగష్టు10,ప్రభాతవార్త



గ్రామ రెవెన్యూ సహయకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తహాశీల్దార్ కార్యలయం ఏదుట విఅర్ఏలు సంహపక్తి బోజనం చేస్తు బుదవారం నిరసన చేపట్టారు. నిరవదిక సమ్మె మంగళవారం 17వ రోజుకు రోజుకు చేరుకుంది. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతీ సంక్షేమ పథకాన్ని అమలు చేసే క్రమంలో పగలు, రాత్రి అని తేడా లేకుండా పనిచేస్తున్నారన్నారు. విఅర్ఏలు పరమేశ్వర్, చంద్రకాంత్, రవి రాకేశ్, సారయ్య, సదయ్య, సంధ్యరాణి, ధశరధం తదితరులు పాల్గోన్నారు.

## రైతులు విత్తనశుద్ధితో విత్తితే మేలైన పంటలు

దుగ్గొండి, ఆగస్టు 10,ప్రభాతవార్త



రైతులు విత్తనాలు విత్తే ముందు విత్తనశుద్ధి చేసి విత్తితే అధిక దిగుబడులు వస్తాయని సహాయక సంరక్షణ అధికారి రవిశంకర్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బుదవారం కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం జీడిమెట్ల హైదరాబాద్ ఆధ్వర్యంలో చిల్లి ఫార్మర్ కంపెని లిమిటెడ్ మిర్చి విత్తన శుద్ధి గూర్చి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలను పెట్టేముందు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని నాటితే మేలైన పంటలు వస్తాయన్నారు. మిర్చి రైతులు విత్తన శుద్ధి చేసుకోవడానికి జీవరసాయన ఎరువు ట్రైకోడర్మవిరిడి, సుడోమోనస్, మోటరైజియం 1 కేజి విత్తనాలతో 20 గ్రాముల చొప్పున కలిపి రైతులు వాడుకోవాలన్నారు. విత్తన శుద్ధి చేసి విత్తితే ఎలాంటి చీడ పీడలు దరిచేరవన్నారు. రైతులు వ్యవసాయం సాగు చేసే ముందు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్, హెచ్‌వో తిరుపతి, ఎఇవో రాజేష్, ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు నరహరి రాజ్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్లు దొనపాటి ఈశ్వర్‌రెడ్డి, బోదె కర్ణాకర్‌రెడ్డి, దండు రాజేందర్, ఎలకంటి చిన్నకుమారస్వామి, పోశాల పాణి, కోమాండ్ల రమణారెడ్డి, మహిళా రైతులు పాల్గొన్నారు. మహిళా రైతులు అనుమాండ్ల విజయ, నరహరి నవ్య, నరహరి సునీత, బాషబోయిన అనిత, కోమాండ్ల మంజుల, పొదిల జ్యోతి, గొల్లన సుజాత, దొనపాటి రమాదేవి, అమృత, రైతులు చంద్రమౌళి, ఓంకార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణమూర్తి, రవికుమార్, సదానందం, మొగిళి తదితరులు ఉన్నారు.

## ఫ్రీడం రన్‌ను విజయవంతం చేయాలి

భూపాలపల్లి, ఆగస్టు10, ప్రభాతవార్త



స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భూపాలపల్లి పట్టణంలో గురువారం నిర్వహించే ఫ్రీడం రన్‌ను విజయవంతం చేయాలని భూపాలపల్లి సీఐ సిహెచ్ రాజిరెడ్డి కోరారు. ఉదయం 7 గంటలకు హనుమాన్ టెంపుల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించే రన్‌లో జాతీయ జండాను పట్టుకొని యువకులు, వ్యాపారులు, అన్నిరంగాలకు చెందిన వారు హాజరు కావాలని కోరారు.

## జెండా పండుగను విజయవంతం చేయాలి

నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త



స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని గ్రామంలో ప్రతి ఇంటికి జెండా ఎగురవేయాలని సర్పంచ్ పెండ్యాల జ్యోతి అన్నారు. మండలంలోని ముగ్ధంపురం గ్రామ మహాసభ బుదవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రామాభివృద్ధికి తోడ్పాటును అందివ్వాలని స్వాతంత్ర్యం సిద్దించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎవరి ఇంటిపై వారి జెండా ఎగురవేయాలని కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఎస్‌కే రహీమ్‌పాషా, వార్డు సభ్యులు ఇస్లావత్ రాజన్న, వెల్దండి భారతి, పెండ్యాల సదానందం, ఏఎన్‌ఎంలు మంజుల, రాణి, అంగన్‌వాడి వర్కర్లు సునిత, భాగ్యలక్ష్మి, భారతి, ఐకేపి సిబ్బంది పాల్గొన్నారు.

## తిమ్మంపేటలో ఘనంగా పోచమ్మ భోనాలు

దుగ్గొండి, ఆగస్టు 10, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బుదవారం ఘనంగా పోచమ్మ భోనాలు నిర్వహించారు. ఉదయం మహిళలు గృహాలను శుభ్రం చేసుకొని కొత్తబట్టలను ధరించి గ్రామంలో గ్రామదేవతకు పాలాభిషేకం, జలాభిషేకం నిర్వహించారు. వర్షాలు భాగా కురిసి చెరువులు సమృద్ధిగా నిండి రైతుల పంటలు బాగాపండాలని పిల్లా పాపలు చల్లంగాఉండాలని మహిళలు తలపైన బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో బయల్దేరి ఊరి చివర పోచమ్మతల్లికి మొక్కులు అప్పచెప్పి దేవున్ని వేడుకున్నారు.



## ఫర్టిలైజర్ షాపులపై టాస్క్‌ఫోర్సు పోలీస్ అధికారుల దాడులు

### రెండు షాపుల యజమానులపై కేసు నమోదు

నల్లబెల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త




మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులపై టాస్క్‌ఫోర్సు పోలీస్‌శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దాడులు జరిగిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. టాస్క్‌ఫోర్సు సిఐ బి.నరేష్‌కుమార్, ఎస్ఐ నార్లాపురం రాజారాం, ఎఇవో శ్రీకాంత్‌ల కథనం ప్రకారం మండల కేంద్రంలోని ప్రభుత్వం నిషేదించిన గడ్డి మందు గ్లైఫోసెట్, అమోనియం సల్ఫట్ అనే ప్రభుత్వం నిషేదించిన మందులను ఫర్టిలైజర్ షాపుల్లో విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారంతో ఆ షాపులపై దాడులు చేయగా మైనోద్దిన్ ఫర్టిలైజర్, వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాపులలో 71 వెయ్యి విలువ గల నిషేదిత గడ్డిమందులు దొరికినట్లు వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు మూడు శాఖల అధికారులు పేర్కొన్నారు. ఇలాంటి నిషేదిత వ్యవసాయ మందులు విక్రయించినట్లయితే ఉన్నతాధికారుల ఆదేశానుసారం వారిపై షాపు యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్‌ను రద్దు చేస్తామని వారు హెచ్చరించారు. వీరి వెంట టాస్క్‌ఫోర్సు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వీఆర్‌ఏల సమ్మెకు రైతుల సంఘీభావం

చెన్నారావుపేట, ఆగష్టు 10, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన వీఆర్‌ఏల నిరవదిక సమ్మెలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 17వ రోజు కార్యచరణ ప్రకారం రైతులు వీఆర్‌ఏల దీక్ష శిబిరం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వడ్డె శంకర్ మాట్లాడుతూ వీఆర్‌ఏలు గ్రామాలలో ప్రతి పనికి ప్రతి ఒక్కరి సాధారణ జీవితాల్లో ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందజేస్తున్నారు. అలాంటి వారికి న్యాయబద్ధంగా ప్రభుత్వం పేస్కేలు ఇచ్చి వీఆర్‌ఏలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కేషపాక ఏలియా, ఆకుపలెల్లి కనకయ్య, ఇట్టి సమ్మె మండల జెఎసి చైర్మన్ శీలం రాజు, జనరల్ సెక్రటరి బొల్లెపెల్లి రాజశేఖర్, కోచైర్మన్ చాగంటి శివకోటి, కోరె శోభారాణి, కన్వీనర్లు నిమ్మనబోయిన రమేష్, సునీల్, కృష్ణప్రసాద్, మండల నర్సింహస్వామి, సలీం, సదయ్య, ప్రభాకర్, జ్యోతి శ్రీలత, రాజాలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**- మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జెడ్పీ సీఈవో**

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 10, (ప్రభాతవార్త):*
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75 సం॥ల పూర్తి చేసుకున్న కారణంగా స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని జెడ్పీ సీఈవో రమాదేవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూక్యా మౌనిక అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం జెడ్పీ సీఈవో మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు వేడుకలను ప్రజల భాగస్వామ్యంతో జరుపుకోవాలని, నేడు ఫ్రీడం రన్ నిర్వహించి, ఈనెల 22 వరకు వివిధ తేదీలలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. అలాగే మండల సభలో వైస్ ఎంపీపీతో పాటు, ఎంపీటీసీలు, సర్పంచులు మండల సభకు కొన్ని శాఖల అధికారులు హాజరు కావటం లేదని, ఇప్పటికీ కొన్ని శాఖలపై ప్రజా ప్రతినిధులకు సమాచారం లేదన్నారు. ఇలాగైతే గ్రామాలలో సమస్యల పరిష్కారం ఎలా చేయగలుగుతామని, అధికారుల దృష్టికి తేగా అందుకు ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సభకు హాజరు కాని అధికారులపై ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని, అంతేకాకుండా గ్రామ స్థాయిలో ఎంపీటీసీలు, సర్పంచులు బాధ్యతగా మండల సభకు హాజరై సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

**మండల సభకు సర్పంచుల స్థానంలో భర్తలు హాజరు**

గ్రామీణ ప్రాంతంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కారం చేసేందుకు ప్రతి మూడు నెలలకొకసారి మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తారు. ఈ సమావేశానికి ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులు హాజరు కావాల్సి ఉండగా వారి స్థానంలో భర్తలతో పాటు, కుటుంబ సభ్యులు హాజరై అభివృద్ధి, పెండింగ్ పనులపై అధికారులను నిదీశారు. ఇంతలోనే ఎంపీడీవో కలుగచేసుకొని ఈ సభకు ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులు హాజరు కావాలి తప్ప ఇతర వ్యక్తులు హాజరు కాకూడదన్నారు.



## మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపిని ఓడిస్తాం

**- టిఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు కొండ్ర ఎల్లయ్య**

*మహబూబాబాద్, ఆగస్టు 10, (ప్రభాతవార్త):*
త్వరలో నల్గొండ ఉమ్మడి జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నికల్లో బిజెపిని ఓడిస్తామని టిఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు కొండ్ర ఎల్లయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మాదిగల చిరకాల వాంఛ అయిన ఎస్సీల ఎబిసిడి వర్గీకరణ బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో బిల్లును ఏర్పాటుచేస్తామని పలు దఫాలుగా హామీలు ఇచ్చి రెండు సార్లు అధికారంలోకి వచ్చి అమలుచేయలేదని, యావత్ మాదిగ జాతిని బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని అందుకే వచ్చే ఉప ఎన్నికల్లో ఓడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్, బాలకృష్ణ, ఉపేందర్, సిహెచ్ రాధ, సుధ, రమ, జయ, సంధ్య, సుగుణ, పద్మ, సమ్మయ్య, తదితరులు ఉన్నారు.




## వైద్యులు నిర్లక్ష్యం చూపకూడదు

**- ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిపి ఓలాద్రి ఉమ**

*దంతాలపల్లి, ఆగస్టు 10, (ప్రభాతవార్త):*
వైద్యాధికారులు, సిబ్బంది ఇప్పుడున్న ఈ పరిస్థితులలో ఎక్కువ శాతం వర్షాలు కురుస్తున్న కారణంగా సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వచ్చే ప్రమాదం ఉంటుందని, ఇలాంటి సమయంలో వైద్యులు రోగుల పట్ల నిర్లక్ష్యం చూపకూడదని ఎంపిపి ఓలాద్రి ఉమ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యారోగ్య కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం మండలంలోని రామానుజాపురం నుండి వైద్యం కోసం ప్రజలు రాగా సంబంధిత వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఇబ్బందులకు గురయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవిందరావు, ఎంపీవో అక్తర్ పాషా, వైద్యాధికారి వేద కిరణ్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ తల్లికి బోనాల చెల్లింపు

*చిన్నగూడూరు, ఆగస్టు 10, (ప్రభాతవార్త):*
ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో వచ్చే బోనాల పండుగను భక్తులు శ్రద్ధాభక్తులతో ఎంతో వైభవంగా జరుపుకుంటారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రజలు ముత్యాలమ్మ దేవాలయానికి బోనాలతో, శివసత్తుల పూనకాలతో ఎంతో పవిత్రంగా చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. దీంతో ఏడాదంతా కుటుంబ సభ్యులు పాడిపంట, పశుసంపద, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. బోనాల పండుగ వారం రోజులు ఉండగానే బంధువులతో పాటు ఇంటి ఆడబిడ్డలను ఇంటికి తీసుకువచ్చి పండుగ రోజు కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి ఆనందంగా పంచుకున్నారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బోనాల పండుగ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ జిన్నారెడ్డి పద్మజా వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో కలిసి ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో బోనం చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు.



## మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**

*మరిపెడ, ఆగస్టు 10, (ప్రభాతవార్త):*
మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం నుండి అబ్బాయిపాలెం రోడ్డు వరకు 75 సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు 15వ తేదీ వరకు పండుగను జరుపుకోవాలన్నారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వీడి అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకన్న, ముదిరెడ్డి బుచ్చి రెడిన, వార్డు కౌన్సిలర్లు శ్రీనివాస్, వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, స్రవంతి భద్రయ్య, కోఆప్షన్ సభ్యులు మక్సూద్, నాగేశ్వరరావు,పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## జాతీయ జెండా పంపిణీ

*కురవి, ఆగస్టు 10, (ప్రభాతవార్త):*
రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 75 సం॥ల స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం మండలంలోని రాజోలు, నారాయణపురం, పెద్ద తండాలో, పలు గ్రామాలలో జాతీయ జెండాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ మండలాధ్యక్షులు, ఆత్మ చైర్మన్ తోట లాలయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సం॥ పూర్తయిన సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని పిహెచ్‌సి ఉపకేంద్రం నందు అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు ముగ్గుల ఆకారంలో జాతీయ పతాకాన్ని వేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మస్తాన్, నాయకులు రాము, వీరేష్, దయాకర్, ఎంపీటీసి భాస్కర్, శ్రీరామ్, ఆశా కార్యకర్తలు నసీమా, కాళేశ్వరి, వినోద, మరియా, పాల్గొన్నారు.



## ఘనంగా వజ్రోత్సవ, వనమహోత్సవ కార్యక్రమం

*కేసముద్రం, ఆగస్టు 10, (ప్రభాతవార్త):*
75వ స్వతంత్ర వజ్రోత్సవాల మహోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ మహిళలు మొక్కలతో 75వ స్వతంత భారత వజ్రోత్సవాన్ని ముగ్గుల ద్వారా చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి సర్పంచ్ ఎల్లబోయిన సారయ్య, ఎంపీటీసి కందాల కృష్ణమూర్తి, వార్డు సభ్యులు బందారు వెంకన్న, శంకర్, ఎల్లబోయిన కర్ణాకర్, స్పందన, అంగన్వాడీ కార్యకర్తలు యశోద, సునీత, పద్మ, సరిత, ఏఎన్ఎంలు రాణి, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## 2కే రన్‌లో పాల్గొని విజయవంతం చేయండి

*గార్ల, ఆగస్టు10 (ప్రభాతవార్త):*
దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాల సందర్భంగా స్వతంత్ర భారత ద్విసప్తాహం వజ్రోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహిస్తున్నట్లు విధిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సై బాణోత్ వెంకన్న అన్నారు. బుధవారం స్థానిక రక్షకభట నిలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతు వజ్రోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని బస్‌స్టేషన్ ప్రాంగణంలో ఉదయం 2కె రన్ కార్యక్రమాన్ని ప్రారంభించి అక్కడి నుండి మర్రిగూడెం శ్రీవేట వెంకటేశ్వరస్వామి మిని స్టేడియం వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, యువత, ప్రతి ఒక్కరు సకాలంలో స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## మండలానికి 10వేల గోడగడియారాలు అహ్వాన పత్రికలు

**మేళతాళాలతో ఊరేగిపుగా ఇంటింటికి కోరం**

**స్వయంగా అహ్వానపత్రికలు గోడగడియారాలు ఇవ్వడం**

**తప్పక శీనన్న బిడ్డపెండ్లికి రావాలని కోరడం**

*బయ్యారం అగస్టు10ప్రభాతవార్త:*

ఈనెల 17నటిఅర్ఎస్ నాయకుడు ఖమ్మం మాజీ యంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహ మహోత్సవ సందర్భంగా జిల్లాలోని ప్రజలకు తన మద్దతుదారులద్వారా ప్రదానంగా టిఅర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిదులద్వారా నేరుగా ఇంటింటికి పోయి అహ్వాన పత్రికలతోపాటు తన బొమ్మఉన్న గోడ గడియారాలను ఇవ్వడమేగాక అ అహ్వాన పత్రికలు అందినవారు వెంటనే తాముఇచ్చిన నెంబరుకు పోన్ చెయ్యాలని కోరడంతో అహ్వాన పత్రికలు అందినవారు పోన్లుకూడా చేశారు బయ్యారం మండల కేంద్రంకు చెందిన జోగయ్యఅనే అతను పోన్చెయ్యచేశారు. అయితే ఈ అహ్వాన పత్రికలు మేళ్లతాళాలతో బారిజనంతో కలిసి ఇంటింకి పోయి అందజేశారు. మండలానికి 10వేల గోడగడియారాలు అదేవిదంగా 10వేల అహ్వాన పత్రికలు రావడంతో రెండు రోజులుగా మండలకేంద్రంలో అందజేసు_న్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాపరిషత్ చైర్మన్ కోరం కనకయ్య అద్వర్యంలో ఈ పంపిణిజరిగింది . మండలంలోని 29 గ్రామపంచాయితీలకు గోడగడియారాలు అహ్వానపత్రికలు పంపంగా వెంట్రాంపురంలో కూడా కోరం అందజేశారు, ఈ గోడగడియారాలు పెండ్లిఅహ్వానపత్రికలపంఫిణీలో కూడా రాజకీయాలే కన్పించాయి. ఈ పంపిణిలో ఎమ్మెల్యేవర్గానికి చెందినవారు లేరనేచెప్పుకోవాలి అయితే పొంగేలేటి సమాజికవర్గానికి చెందిన వారు వేరేవర్గంలో ఉన్నా పంపిణిలోఉన్నారు. మండలంలో అనేకమంది ప్రజాప్రతినిదులు ఉన్నప్పటికి ప్రత్యేకంగా కోరం కనకయ్యవచ్చి పొంగులేటి కుమార్తె పెండ్లిఅహ్వాన పత్రికలు అపై గోడగడియారాలు ఇవ్వడం మాత్రం మండలంలో చర్చనీయాంసంగా మారింది.



## ముత్యాలమ్మతల్లికి బోనమెత్తిన గార్లప్రజలు

**-మహిళలు, భక్తులతో కిటకిటలాడిన ముత్యాలమ్మ దేవాలయాలు,**

**- ప్రత్యేక పూజలు మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

*గార్ల ఆగష్టు10 ప్రభాతవార్త:*

మండల కేంద్రంతో పాటు జీవంచి పల్లికి చెందిన ప్రజలు ముత్యాలమ్మతల్లికి భక్తిశ్రద్దలతో సాంప్రదాయపద్దతిలో బోనమెత్తినారు. బుధవారం నాడు ప్రతీయేటా లాగే శ్రావణమాసంలో ముత్యాలమ్మతల్లికి బోనాల ఉత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా గ్రామస్తులు, మహిళలు వైభవంగా బోనాలు ఘనంగా నిర్వహించారు. మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ ఈవేడుకలకు ప్రత్యేక శ్రద్దవహించి అన్ని ఏర్పాట్లు చేశారు. శ్రావణమాసంను పురస్కరించుకుని గ్రామంలోని మహిళలు, ఆడపడుచులు సాంప్రదాయ బద్దంగా భక్తిశ్రద్దలతో పాలు, బెల్లం, బియ్యంతో వండిన పాయసంను మట్టికుండలో తీసుకుని వేపమండలను కట్టి పసుపు పూసి బొట్లు పెట్టి బోనం తయారు చేస్తారు. ఈబోనంకుండను నెత్తిన పెట్టుకుని మండల కేంద్రంలోని ప్రతీ గడపనుండి మేళతాళాలతో డప్పు చప్పుళ్ళు, డ్యాన్సులతో అమ్మవారిని ఏలుకునే మహిళలు పూనకాలతో పురవీధుల గుండా ప్రదర్శిస్తు బోడ్రాయి తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అచటి నుండి స్థానిక పాఖాల ఏటి దగ్గరలో గల ముత్యాలమ్మ తల్లి దేవాలయం, మరికొంతమంది సీతంపేటరోడ్లో గల తూర్పు ఈశాన్యంలో గల ముత్యాలమ్మతల్లికి గ్రామస్తులతో మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, పద్మావతి దంపతులు, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని బోనంతో పాటు చీరసార, కుంకుమ, పసుపులను సమర్పించుకున్నారు. మొక్కులు ఉన్నవారు యాట, మేక పోతులనుగాని కోళ్ళను బలిఇచ్చి ఇష్టంగా మొక్కులు తీర్చుకుంటారు. వరుణదేవుడు కరుణించి సంమృద్ధిగా వర్షాలు కురవాలని గ్రామం పాడిపంటలతో కళకళలాడాలని పిల్లపాపలను చల్లగా చూడాలని గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవాలని ముత్యాలమ్మతల్లిని గ్రామస్తులు, మహిళలు పూజలు చేసి వేడుకున్నారు. నిర్వహించిన బోనాలు జాతర తెలంగాణ సంస్కృతి సాంప్రదాయంకు అద్దం పట్టింది. ప్రతీయేటా బోనాలజాతర అంతకు మించి జరుపుకుంటున్నారు. ఎస్సై బాణోత్ వెంకన్న పోలీస్సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఈకార్యక్రమం ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, కోలకుమార్, కందునూరి శ్రీనివాస్ సుజాత, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, తోడేటి శ్రీనివాస్, పల్లెపంగు నాగరాజు, విజయరాముడు, మందరవి, కుమ్మరి సంఘం నాయకులు తాళ్ళూరి ఐలయ్య, ఎదునూరి కుమారస్వామి, రవీందర్, విశ్వనాధం, తాళ్ళపల్లి రమా, తండు లక్ష్మి, పంచాయితీ సిబ్బంది కిషోర్, స్రవంతి, మహిళలు, గ్రామపెద్దలు, వివిద రాజకీయపార్టి నాయకులు, గుడి సాంప్రదాయ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## విశ్వశాంతి విద్యాలయంలో బోనాల సంబురాలు

*గార్ల, ఆగష్టు10 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో నిర్వహించిన ముత్యాలమ్మ బోనాల కార్యక్రమంలో భాగంగా స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో బాలికలు భక్తిశ్రద్దలతో అమ్మవారికి బోనాలు ఎత్తి సంబురాలతో సందడి చేశారు. విద్యాలయంలోని విద్యార్థినీలు తల్లిదండ్రుల అనుమతితో ఉపాద్యాయురాలు సహకారంతో వివిధ రంగుల చీరలను ధరించి అమ్మవారికి బోనం తయారు చేసి బోనం కుండకు పసుపు అద్దికుంకుమతో బొట్లు పెట్టి వేపమండలతో అలంకరించి ఆవరణంలో సంబరాలు చేశారు. దీనికి తోడు అమ్మవారి వేషధారణ, పోతురాజు వేషధారణలు కార్యక్రమానికి విశేష ం సంతరించుకుంది. తయారు చేసిన బోనాలను అమ్మవారికి సమర్పించి కోలాటాలు, అమ్మవారి పాటలకు డ్యాన్సులు వేసి సందడి చేశారు. ఈసందర్భంగా విద్యాలయం ప్రిన్సిపాల్, ఉపాద్యాయులు బోనాల యొక్క విశిష్టత, ప్రత్యేకతలు, అమ్మవారలు, పోతురాజుల చరిత్రలను విద్యార్థులకు వివరించి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాద్యాయులు వడ్లమూడి దుర్గాప్రసాద్, సంజీవరెడ్డి, రమేష్, బాలరాజు, మునీర్, శ్రీనివాస్, సుధాకర్, విజయరాజ్, సుదీర్, రాంబాబు, ఉపేందర్, రవికృష్ణ, భాస్కర్, రహమతున్నిసా, సంధ్య, రేణుక, సమీన, షహనాజ్, లలిత, విద్యార్థులు, తదితరులున్నారు.



## బూస్టర్ డోస్ ప్రతి ఒక్కరు వేయించుకోవాలి

**- ప్రాథమిక వైద్యాధికారి డా॥ గుగులోతు రవి**

*మరిపెడ, ఆగష్టు 10, ప్రభాతవార్త:*

18 సం॥లు నిండిన ప్రతి ఒక్కరు కోవిడ్ ప్రమాద బారిన పడకుండా బూస్టర్ డోస్ వేయించుకోవాలని ప్రాధమిక వైద్యాధికారి డా॥ గుగులోతు రవి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండలంలోని సర్పంచులకు, కార్యదర్శులకు, ఎంపీటీసీలకు బూస్టర్ డోస్పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాప కింద నీరులా కరోనా వైరస్ విస్తృతంగా వ్యాప్తి చెందుతున్నందున ప్రతి ఒక్కరు బూస్టర్ డోస్ వేయించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మాస్కులు ధరించినప్పుడే కరోనా వైరస్ నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి కరోనా నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఎంపీడీవో కేలోతు ధనసింగ్, పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## నెల్లికుదురు మండలంలోనే కొనసాగించాలని కలెక్టర్‌కు వినతి

*నెల్లికుదురు, ఆగష్టు 10,ప్రభాతవార్త*

మండలంలోని మేచరాజుపెల్లి గ్రామాన్ని నెల్లికుదురు మండలంలోనే కొనసాగించాలని, ఎటి ట పరిస్థితుల్లో నూతనంగా ఏర్పాటైన ఇనుగుర్తిలో చేర్చాలనే ఉద్దేశ్యాని న అధికారులు మానుకోవాలని కోరుతూ బుధవారం



జిల్లా కలెక్టర్ శశాంకకు, నెల్లికుదురు మండల ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు ఆధ్వర్యంలో గ్రామప్రజలతో కలిసి వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర భంగా వారు మాట్లాడుతూ....ప్రస్తుతం ఉన్నటువంటి నెల్లికుదురు మండలంలో మా గ్రామం మేచరాజుపెల్లి ఉండటం వలన ఏలాంటి ఇబ్బంది లేదన్నారు. ఇదే విషయంపై మేచరాజుపెల్లి గ్రామం నెల్లికుదురు మండలంలోనే ఉండాలా..! వద్దా అనే విషయంపై స్థానిక సర్పంచ్ వెలిశాల లక్ష్మి అధ్యక్షన ఎంపిఓ నేతృత వ్ంలో నిర్వహించిన గ్రామసభలో 100కు 90మంది మాకు నెల్లికుదురు మండలంమే కావాలని చేతులెత్తారన్నారు. మేచరాజుపెల్లి గ్రామానికి తొర్రూరు డివిజన్ కేం ద్రం కేవలం 18కిలో మీటర్ల మాత్రమే ఉండటంలో డివిజన్ ఆఫీసు, కోర్టు, పోలీస్, సొసైటీ, ఎలక్ట్రిసిటి వంటి పనులు సులభంగా చేసుకోగలుగుతున్నామన్నారు. అందువలన మా గ్రామం మేచరాజుపెల్లికి నెల్లికుదురు మండలమే ముద్దని, ఇనుగుర్తి మండలం వద్దని కలెక్టర్‌కు తెలిపినట్లు తెలిపారు. వినతి పత్రం ఇవ్వడానికి ముందు కలెక్టర్ కార్యాలయం ముందు దాదాపు 150మందితో ధర్నా నిర్వహించినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు విజయ్ కుమార్, పెద్దతండ సర్పంచ్ పంమేష్, వార్డు సభ్యులు దేగల వెంకన్న, గొడుగు వెంకన్న, ఆంగోతు నీల, ఎర్రం స్వరూప, రాపాక అనీల్, ఎల్తూరి మహేష్, దేశగాని బలరాం, కోట గిరి రమేష్, దేగల కుమార్, ఎల్తూరి శ్రీను, జేరిపోతుల మధు, గుగులొతు బాస్కర్, జయరాం, బాదావత్ లచ్చమ్మ, రాజమ్మ, ముంజంపెల్లి మురళి, పెదగాని రమేష్, బొల్లు కొమ్మాల్, ఆకుల వెంకన్నతోపాటు పలువురు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తిని ఊరుర చాటిచెప్పాలి

*నర్సింహులపేట, ఆగష్టు 10,ప్రభాతవార్త*

భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని ఊరుర చాటిచెప్పాలని ఎంపిపి టేకుల సుశీల యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలో వజ్రోత్సవం కార్యక్రమంలో బాగంగా మండలంలోని కొంమ్ముల వంచ, పెద్దనాగారం, నర్సింహాపురం బంజర గ్రామాల్లో వజ్రోత్సవ వేడుకలను నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ....దేశానికి స్వాతంత్ర్య వచ్చి 75సంవత్సరాలు 75 లక్షరాన్ని పలు గ్రామాల్లో పలురకాలుగా ఆలంకరించి తమ దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి సంగీత, ఎంపిటీసి ఘోరం మండల అధ్యక్షులు రవి కుమార్, పిఏసిఎస్ చైర్మెన్ సంజీవరెడ్డి, సర్పంచ్‌లు మదారి, వెంకటేశ్వర్లు, కళమ్మ, ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి, తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎస్సై మంగిలాల్, ఈఓపిఆర్డి సోం ల్లానాయక్, ఏపిఓ భూపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మద్ది వినోదు కుమార్, సాత్విక్,






## విగ్రహా ప్రతిష్ట వేడుకలు ప్రారంభం

*గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త*

గూడూరు శివారులోని వడ్డెరగూడెంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మతల్లి దేవాలయంలో అమ్మవారి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండు రోజుల క్రితం అంకురార్పణతో ఈ వేడుకలు ప్రారంభం కాగా ప్రతిరోజు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తునానరు. ఈనెల 11న విగ్రహా ప్రతిష్ట చేపట్టేందుకు ఏర్పాట్లు చేయగా వేడుకలను ప్రారంభించిన పూజారుల బృందం బుధవారం దిష్టికుం భంతో పాటు ప్రతిష్ట కొరకు తెచ్చిన విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఫల, పుష ్ప, ధానా ్యధివాసాలు నిర్వహించి విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు ఉత్సా హంగా పాల్గొన్నారు.

**విరాళాల అందజేత...**

వడ్డెరగూడెంలో ముత్యాలమ్మతల్లి గుడి నిర్మాణానికి మరో ఇద్దరు తమ వంతుగా విరాళం అందజేసారు. గూడూరుకు చెందిన టిఆర్ఎస్ నాయకుడు పెసరి శివ రూ.8 వేలు, మండల వడ్డెరసంఘం అధ్యక్షుడు వల్లెపు శ్రీనివాస్ రూ.20116లు ఆలయ కమిటి ప్రతినిధులకు అందజేసారు. గుడి నిర్మాణానికి విరాళాలిచ్చిన దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



## అంగన్‌వాడీ కేంద్రాల్లో వజ్రోత్సవాలు

*గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త*

భారత స్వాతం త్ర్య వజ్రోత్సవాల వేడుకల ప్రక్రియ గూడూరు మండలంలో ఉత్సా హంగా కొనసాగుతోంది. జాతీయ జెండాల పంపిణి ప్రక్రియ రెండు రోజులుగా విస్తృతంగా కొనసాగుతుండగా నివాస గృహాలపై మువ్వన్నెల పతాకాలు రెపరెపలాడుతున్నాయి. మరోవైపు ద్విసప్తాహ వేడుకల నిర్వహణకు ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు చేపట్టేందుకు అధికారులు ముందుకు కదులుతున్నారు. వేడుకల్లో భాగంగా బుధవారం మండలంలోని పలు గ్రామాలలో గల అంగన్‌వాడీ కేంద్రాలలో కూడా వ జ్రోత్స వ వేడుకలు నిర్వహించారు. గూడూరులోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఉన్న రెండు అంగన్వాడీ కేంద్రాలు, ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం, గాజులగట్టు శివారు సోమ్లాతండా అంగన్‌వాడీ కేంద్రాలలో వజ్రోత్స వ సంబురాలు జరుపుకున్నారు. లబ్దిదారులను ఆహ్వానించి జాతీయ జెండాలను ప్రదర్శించడంతో పాటు వజ్రత్సో వ సంకేతాలతో కూడిన రంగురంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. జాతీయగీతాన్ని ఆలపించి జెండా వందనం చేసారు. ఈ వేడకలలో అంగన్‌వాడీ టీచర్లు మంగమ్మ, ఉమ, రామక్క, రఫియా, అంగన్‌వాడీ ఆయాలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## గ్రామాలలో కొనసాగుతున్న బోనాల సందడి

*గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త*

తెలంగాణ సాం ప్రదాయ వేడుకల్లో ఒకటైన బోనాల పండుగ సందడి గ్రామాల్లో కొనసాగుతున్నది. ప్రతి సంవత్స రం శ్రావణమాసంలో వ్యవసాయ పనులు ప్రారంభించి పాడి పంటలు చల్లంగా చూడాలని గ్రామదేవతగా పిలుచుకునే ముత్యాలమ్మ తల్లికి మొక్కుకుంటూ బోనాలు సమర్పించడం ఆనవాయితి. శ్రావణ మాసంలో మఖ కార్తె ప్రవేశం లోపే ఈ బోనాల వేడుకలను ముగించాల్సి ఉండడంతో ఆలోపు వచ్చే ఆదివారాలు, బుధవారాల్లో బోనాల పండుగ జరుపుకుంటారు. ఇందులో భాగంగా ఈ సంవత్స రం శ్రావణ మాసం గత నెల 29 నుండి ప్రారంభం కాగా మొదటి ఆదివారం ఆనెల 31 నుండి బోనాల వేడుకలను మండలంలో ప్రారంభించారు. ఈ క్రమంలో ఈ బుధవారం కూడా మండలంలోని బొద్దుగొండ, గాజులగట్టు, మర్రిమిట్ట, దామరవంచ గ్రామాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. భక్తి ప్రపత్తులతో తయారు చేసిన నైవేద్యాలను కొత్త కుండలలో పెట్టి తయారు చేసిన బోనాలతో పాటు కోళ్లు, మేకలు అమ్మవారికి సమర్పించుకున్నారు. ఈ వేడుకతో ఆయా గ్రామాల్లో బుధవారం ఆద్యాత్మిక సందడి నెలకొంది. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు ఉత్సా హంగా పాల్గొన్నారు.



## బిజెపికి పెరుగుతున్న ఆదరణ

*గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త*

రాష్ట్రంలో బిజెపికి జనాదరణ పెరుగుతున్నదని, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వల్ల ఏమీ జరగదని, వారి పాలనతో విసిగి పోయిన ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. గూడూరు శివారు వడ్డెరగూడెం గ్రామానికి చెందిన పలువురు బిజెపిలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వడ్డెరిగూడెంకు చెందిన 30 కుటుంబాలు వివిధ పార్టీలకు రాజీనామా చేసి బిజెపిలో చేరుతున్నట్లు ప్రకటించిన హుసేన్‌నాయక్ వారికి బిజెపి కండువాలో కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ సమక్షంలో బిజెపిలో చేరినట్లు ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలు, దేశ అభివృద్ధి పనులకు ఆకర్షితులవుతూ పార్టీలో చేరుతున్నారన్నారు. వడ్డెరగూడెంకు చెందిన కుంచపు రవి, శివరాత్రి సాంబయ్య, సురేష్, వెంకన్న, రాజు, ఆలకుంట శ్రీను, ఓర్సు రాజు, కొమ్ము రాజు, సాంబయ్య, మైసయ్యలతో పాటు పలువురు పార్టీలో చేరినట్లు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మోతీలాల్‌తో పాటు మల్లయ్య, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## వీఆర్ఏల డిమాండ్లను పరిష్కరించాలి

*కొత్తగూడ ఆగస్టు 10 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించినటువంటి పే స్కేలు జీవోను అమలుపర్చాలని కోరుతూ వీఆర్ఏలు చేస్తున్న సమ్మెలో భాగంగా బుధవారం నాటికి 17 రోజులు కావడంతో కారోబార్ల సంఘం మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుగ్గిల వెంకన్న,మండల అధ్యక్షులు రమేష్‌లు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలు వీఆర్ఏలకు పే స్కేల్ జీవోను విడుదల చేయాలని,అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్ కల్పించాలని.55 సంవత్స రాలు నిండిన వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నూరి వేణు,రమణయ్య ,సాంబయ్య,నర్స య్య, అజయ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల ఆధ్వర్యంలో నేడు ఫ్రీడం రన్

*గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త*

ఆజాదీకా అమృత్ మహోత్స వ్ ద్విసప్తాహ వేడుకల్లో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో ఈనెల 11న గూడూరులో ఫ్రీడం రన్ నిర్వహించనున్నట్లు ఎస్ఐ సతీష్‌గౌడ్ తెలిపారు. ఆరోజు ఉదయం 6 గంటలకు స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి మహబూబాబాద్ జాతీయ రహదారిపై బ్రాహ్మణపల్లి పల్లె ప్రకృతి వనం వరకు ఈ ఫ్రీడం రన్ ఉంటుందని తెలిపారు. మండలంలోని యువకులు, క్రీడా కారులు, ప్రజాప్రతినిధులు, ఉదో ్యగులు, వాకర్ ్స, మీడియా ప్రతినిధులు, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పాటు ప్రతి ఒక్కరు జాతీయ జెండాలతో ఈ ఫ్రీడం రన్‌లో పాల్గొనాలని సతీష్ కోరారు. ఈమేరకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ పాఠశాలల పిఇటిలతో సమావేశం ఏర్పాటు చేసి ఫ్రీడం రన్ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ ఎర్రయ్య, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎంపిఓ ప్రసాదరావు, వైద్యాధికారి సాయినాథ్ పాల్గొన్నారు.

## వానొస్తే కరెంటు కష్టాలు గంటల కొద్ది అంతరాయం

*గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త*

వర్షాలు పడుతున్నాయంటే చాలు మండలంలోని విద్యుత్ లైన్స్ కు ఎదో ఒక సాంకేతిక లోపం తలెత్తి సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నది. దానిని గుర్తించి పునరుద్దరణ పనులు చేసి సరఫరా ఇచ్చే వరకు గంటల కొద్ది విద్యుత్ సరఫరా నిలిచిపోయే పరిస్థితి చోటు చేసుకుంటున్నది. ఇదే క్రమంలో ఇటీవల ఎడతెరిపిలేని వర్షం కారణంగా విద్యుత్‌లైన్‌పై తరచుగా అంతరాయం ఏర్పడుతోంది. ప్రధానంగా రాత్రి వేళల్లో ఈ ఇబ్బందులు తలెత్తితే ఇక అంతే సంగతులు. మళ్లీ తెల్లవారితే తప్ప సరఫరా పునరుద్దరణ జరగని పరిస్థితి ఏర్పడుతున్నది. వారం రోజులుగా అప్పుడప్పుడు చోటు చేసుకుంటున్న సంఘటనల క్రమంలో మంగళవారం రాత్రి తలెత్తిన సాంకేతిక లోపంతో పట్టణంలో 12 గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పట్టణవాసులు ఇబ్బందులకు గురయ్యారు. పట్టణంలోని తహసిల్ కార్యాలయం సమీపంలో ఉన్న డిపిలో సాంకేతిక లోపం తలెత్తడం వల్ల మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు విద్యుత్ సరఫరా నిలిచిపోగా మధ్యాహ్నం 2 గంటలకు పునరుద్దరించారు. విద్యుత్ సరఫరాలో తలెత్తిన లోపాన్ని తెలుసుకునేందుకు సిబ్బంది కొన్ని గంటల పాటు ప్రయత్నించగా చివరికి తహసిల్ కార్యాలయ సమీపంలోని డిపి పేలిపోయినట్లు గుర్తించారు. దానికి మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్దరించడానికి కొన్ని గంటల సమయం పట్టింది. తెల్లవారుజాము నుండే విద్యుత్ సరఫరా లేకపోవడంతో పట్టణవాసులు కనీసం నీళ్లు పట్టుకునే పరిస్థితి కూడా లేకపోవడంతో ఇబ్బందులకు గురయ్యారు. వ్యాపారస్తులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది దైనందిన కార్యక్రమాల నిర్వహణలో అవస్తలు పడాల్సి వచ్చింది. ఈ వర్షాకాలంలో విద్యుత్ శాఖ వారు లైన్ల సక్రమ నిర్వహణపై ధృష్టి సారించాలని, సమస్య తలెత్తిన తర్వాత గంటల కొద్ది విద్యుత్ సరఫరా నిలిపివేసి ఇబ్బందులకు గురిచేసే బదులు ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు

## మండలసభకు హాజరు కానున్న ఎమ్మెల్యే

*గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త*

ఈనెల 11న గూడూరు మండలంలో పర్యటించనున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అదేరోజు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కానున్నారని టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్ తెలిపారు. తొలుత గూడూరు శివారులోని వడ్డెరగూడెంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మతల్లి గుడిలో జరిగే అమ్మవారి విగ్రహా ప్రతిష్ట వేడుకలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కులు చెల్లించుకుంటారని, ఆతర్వాత గూడూరులో జరిగే ఓ వివాహా వేడుకకు హాజరై అనంతరం మండలసభలో పాల్గొంటారని, అధికారులు, ప్రజాప్రతినిధులు గమనించాలని సురేందర్ కోరారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం బతుకమ్మ, బోనాలు

## -దండెపల్లిలోని దండెమ్మతల్లిని దర్శించుకున్న మంత్రి దయాకర్‌రావు

**పాలకుర్తి, ఆగస్టు10, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు, బతుకమ్మ పండుగలే నిలువుటద్దం అని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలం లోని దర్దెపల్లి గ్రామంలోని దండెమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు హాజరై ఎద్దుల బండిపై నుంచి గ్రామ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, ఎంపీటీసీ వీరలక్ష్మీలతో కలిసి గుడిచుట్టూ ప్రదక్షిణ చేశారు. గ్రామంలో పద్మశాలీలు అమ్మవారికి సాంప్రదాయం ప్రకారం మగ్గంపై నేఇన బట్ట అమ్మవారికి సమర్పించడం అంతేగాకుండా మేకపోతుల బండ్లతో ప్రదర్శన ఇస్తారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ బోనాలు ప్రతీక అని ఆయన అన్నారు. ప్రత్యేకరాష్ట్రం ఏర్పడిన తరువాతనే పండుగలకు ప్రత్యేక గుర్తింపు



వచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అన్ని పండుగలకు సీఎం కేసీఆర్ నిధులు కేటాయించారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాల ని ఆయన అన్నారు. బోనాల ఉత్సవాల్లో ప్రతీ ఒక్కరు పాల్గొని ప్రశాంతంగా జరుపుకోవాలని, అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో బోనాల పండుగను ఘనంగానిర్వహించారు. మహిళలు, పిల్లలు,పెద్దలు ఉదయంనుంచి అమ్మ వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అన్నిచర్యలు చేపట్టారు.

## బోనమెత్తిన మంత్రి

**తొర్రూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త**
తొర్రూరు డివిజన్ కేం ద్రం లో బుధవారం ముత్యాలమ్మ బోనాల పండుగ నిర్వహించారు. ఈ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర పంచాయత్‌రాజ్ శాఖ మంత్రి యెర్రబెల్లి దయాకర్‌రావు పట్టణ వాసులతో కలిసి బోనమెత్తుకొని అమ్మవారికి సమర్పించారు. బోనాలతో ముత్యాలమ్మతల్లి గుడికి మహి ళలు బారులు తీరడంతో రహదా రులు బిజీగా మారిపోయాయి. ముఖ్యంగా ఈ వేడుకలో మంత్రి పాల్గొనడంతో మరింత సందడి చోటు చేసుకుంది. ఈ వేడుకల్లో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా వనమహోత్సవం

**జనగామ, ఆగస్టు10, ప్రభాతవార్త:**
స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు సంక్షేమశాఖ జనగామ జిల్లా వారి ఆధ్వర్యంలో జనగామ జిల్లా లోని కార్యాలయాలు, వృద్ధాశ్రమాలు, బాల పరిరక్షణ విభాగం ఆద్వర్యంలో నడుస్తున్న చైల్డ్‌కేర్ ఇన్‌స్టిట్యూట్, బాలసదనం, వర్ధన్ స్వచ్ఛంద సేవాసంస్థ , ప్రజాదరణ సోషల్‌వెల్ఫేర్ సొసైటీ జఫర్‌గడ్,సఖీ నాన్‌స్టాప్‌సెంటర్, సెంటర్లలో వనమహోత్సవ కార్యక్రమాన్ని పిల్లలతో కలిసి అధికారులు విజయవ ంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీడబ్ల్యుసి చైర్మన్ ఉప్పలయ్య, సభ్యులు కవిత, శ్రీలత, సీడీపీవో రమాదేవి, ఏసీడీపీ వో విజయ లక్ష్మీ, బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, ఐసీపీఎస్ సిబ్బందిస్వప్నరాణి, ప్రణయ్, రంజిత్, సూపరింటెండెంట్ వెరొనిక, ఆశ్రమం ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఎస్పీ

**ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :**
75వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని ములుగు మండలంలోని పందికుంట గ్రామ శివారులోని రిజర్వు ఫారెస్టు లో ములుగు ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ నేతృత్వంలో బుధవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎఎస్పీ సుధీర్ ఆర్ కేకాన్, సిఐ ఎస్‌బి, ఎస్‌ఐ ఓంకార్ యాదవ్ అటవీశాఖ అధికారులు డిఎఫ్ఓ, ఎఫ్ఆర్ఓ, సర ్పంచ్ పసుల సాంబయ్య, ఉపసర్పంచ్ కోము రారెడ్డి, వార్డు సభ్యులు కొలిపాక సాంబయ్య, మురహరి శ్రీను, గోదల లత, లింగారెడ్డి, నూనిగుంట ఉమ, దోమల అనూష, రైతుసేవా రైతులు గోదల రాజేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలి



## - జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**
స్వతంత్ర భారత వజ్రోత్సవాలను సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మండల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలస్థాయి అధికారులకు కలెక్టర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గాంధీ చలనచిత్రానికి లక్ష్యంగా 2500పెట్టుకుంటే 3వేలమందికి వస్తే అందరికి గాంధీ చిత్రాన్ని చూసే అవకాశం కల్పించాలని ఎవరిని తిప్పి ఇంటికి పంపించరాదన్నారు. ఈనెల 11వ తేదీ జిల్లాస్థాయిలో ఫ్రీడంరన్ కార్యక్రమాన్ని రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ వరకు చేపట్టాలన్నారు. అదేవిధంగా మండలస్థాయిలో కూడా ఫ్రీడం రన్ చేపట్టే విధగా చర్యలు తీసుకోవాలన్నారు. 12వ తేదీనాటికి జాతీయపతాకాల పంపిణీకార్యక్రమాన్ని పూర్తిచేయాలని ఆదేశించారు. అదేరోజు జాతీయ సమైక్యత కార్యక్రమాన్ని పురస్కరించుకుని చేపట్టే రక్షాబంధన్ కార్యక్రమాన్ని సిటికేబుల్ ద్వారా టెలికాస్ట్‌చేయించాలన్నారు. 13,14,15తేదీలలో జాతీయ పతాకాలు ఎగురవేస్తున్నందున నిబంధనలు తెలియచేయాలని, జాతీయపతాకం ఎగురవేసే విధానంపై అవగాహన పరచాలన్నారు. 13వ తేదీన చేపటే ్ట ఫ్రీడం రన్ ర్యాలీలో విద్యార్థులు,ఎన్‌సీసీ,ఎన్‌ఎస్‌ఎస్, స్కాట్స్ అండ్ గైడ్స్‌ప్రభుత్వ ఉదో ్యగులు జాతీయ పతకాలతో, ప్లకార్డులతో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టాలన్నారు. పోలీసుశాఖ భారీబందోబస్తు ఏర్పాటుచేయాలని ట్రాఫిక్‌ను నియంత్రించాలని సూచించారు. బతుకమ్మకుంట వద్ద ర్యాలీ చేరుకొనిత్రివర్ణ రంగులతో బెలూన్లను ఎగురవేయాలన్నారు. అన్ని గ్రామపంచాయతీలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. 14న జానపద కళాకారులచే ప్రదర్శన సీఎంఆర్ గార్డెన్‌లో ఏర్పాటుచేయడం జరుగుతుందని, సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరుగంటల వరకు వివిధ కళారూపాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం బతుకమ్మ కుంట వద ్ద ఫైర్‌వర్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 16న ఫ్రీడంకప్‌కొరకు 11,12తేదీలలో గ్రామస్థాయిలోను 13,14న మండలస్థాయిలో క్రీడలు నిర్వహించి 16,17తేదీలలో జిల్లాస్థాయిలో నిర్వహించి 18న విజేతలకు జిల్లాకేంద్రంలోని స్టేడియంలో బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. 19న పండ్లు, స్వీట్ల కార్యక్రమాన్ని చేపట్టి ఆస్పత్రులు, వృద్ధాశ్రమాలలో పంపిణీచేయడం జరుగుతుందన్నారు. 20న రంగోలీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ప్రతీ ఒక్కరు తమ ఇళ్లముందు షాపుల ముందు రంగవల్లులు తీర్చిదిద్దడమే కాకుండా సామూహికంగా కూడా ఏర్పాట్లు చేస్తున్నందున అందులో పాల్గొని ప్రతిభ చూపాలన్నారు. 21న గ్రామ, మండల, జిల్లాస్థాయిలలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, 22న జిల్లా నుంచి ఎంపికైన వారు హైదరాబాద్‌కు వెళ్లనున్నట్లు తెలిపారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తు ఫోటోలు వీడియోలు నివేదికలు అంద చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జడ్పీ సీఈవో విజయలక్ష్మీ, ఆర్డీవో మధుమోహన్, సీఐ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రవీందర్ పాల్గొన్నారు.



# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరపాలి

## - జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:**
స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై బుధవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లాలో నిర్వహించుటకు అన్ని శాఖల ప్రగతిని సాధించిన పురోగతిపై నివేదికలు తయారు చేయాలని, శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్రీడం రన్, వివిధ రంగాల్లో విశేషంగా కృషి చేసిన వారికి ఉత్తమ అవార్డు కోసం ప్రతిపాదనలు పంపాలని శానిటేషన్, లైటింగ్ తగిన విధంగా అన్ని చర్యలు సంబంధిత శాఖల అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి అశోక్ కుమార్, డీఆర్డీవో శ్రీనివాస్ కుమార్, ఆర్డీవో వాసుచంద్ర, ఎసిపి కిరణ్, జెడ్పీసీఈవో వెంకటేశ్వర్, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖాధికారి మేన శ్రీను, జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్క రించుకుని ఈనెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా 10వ తేదీన వనమహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టి ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్లు భాస్కర్‌రావు, అబ్దుల్‌హమీద్ ఈవీఎం గోదాం ఆవరణలో అటవీశాఖ వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. 75సంవత్సరాలను పురస్కరించుకుని అటవీశాఖ 75మొక్కలను ఒకచోట నాటింపచేసిన విధానాన్ని కలెక్టర్ సందర్శించి తిలకించారు. జనగామ మున్సిపాలిటీ పరిధిలో ఒకటో వార్డులో మెప్మా మహిళలతో ఫ్రీడమ్ పార్కులో అందమైన వివిధ రకాల గులాబి పూలమొక్కలు నాటుతూ మహిళలచే నాటింపచేశారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ పోకల జమున, డీసీసీ సీతారాం, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జడ్పీ సీఈవో విజయలక్ష్మీ, ఆర్డీవో మధుమోహన్, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఒకటవ వార్డుకౌన్సిలర్ అరుణ విజయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## కోవిడ్, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా వైద్యాధికారి బి. హరీష్ రాజ్

**మహబూబాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:**
వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడం, పరిసరాల పరిశుభ్రత లోపించడం వలన వివిధ రకాల వ్యాధులు ప్రబలే ప్రమాదముంటుందని, ఇలాంటి సమయంలో ప్రజలు కోవిడ్, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి బి. హరీష్ రాజ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖ, పంచాయితీ, గ్రామీణ నీటిసరఫరా, గ్రామీణాభివృద్ధి శాఖలు, వివిధ చర్యలు, ముందస్తు జాగ్రత్తలు చేపట్టడం జరుగుతుందని, ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. దోమల ఉత్పత్తిని తగ్గించడానికి ఇలాంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూడాలని, గుంటలను మట్టితో పూడ్చివేయాలని, ఇంటి చుట్టూ పనికిరాని వివిధ రకాల వస్తువులు లేకుండా చూసుకోవాలన్నారు. త్రాగే నీరు కలుషితం కావడం ద్వారా వివిధ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది కావున కాచి చల్లార్చి తాగాలని, భోజనం చేసేముందు శుభ్రత పాటించాలన్నారు. 15 నుండి 18 సం॥ల పిల్లలకు కూడా కోవిడ్ వ్యాక్సినేషన్ తప్పక తీసుకోవాలని, జలుపు, జ్వరం, ఒళ్లనొప్పులు ఉంటే దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకొని కోవిడ్ వచ్చినట్లైతో ఇతరులకు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

